## ఏఎన్‌యు దూరవిద్య డిగ్రీ ఫలితాలు విడుదల



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్5, ప్రభాతవార్త:** వర్సిటీలోని దూరవిద్యా కేంద్రం మే నెలలో నిర్వహించిన డిగ్రీ కోర్సుల 6వ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను గురువారం తాత్కాలిక వీసి ఆచార్య కె.గంగాధరరావు విడుదల చేశారు. బిఏ, బికాం, బిబిఏ కోర్సులకు సంబందించి 6220 మందివిద్యార్థులు పరీక్షలు రాయగా వారిలో 6143మంది ఉత్తీర్ణత సాధించారని దూరవిద్య పరీక్షల తాత్కాలిక కోఆర్డినేటర్ ఆచార్య రామచంద్రన్ పేర్కొన్నారు. ఈ సందర్భంలో దూరవిద్య తాత్కాలిక డైరెక్టర్ ఆచార్య వెంకటేశ్వర్లు, తాత్కాలిక రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, డిప్యూటీ రిజిస్ట్రార్ సయ్యద్ జైనులాబ్దిన్, ఏఆర్ కృష్ణవేణి, సూపరింటెండెంట్ జెశ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అమరావతి వార్త

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి : ఎంపి కృష్ణ ప్రసాద్

**బాపట్ల,జూన్5,ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని బాపట్ల పార్లమెంట్ సభ్యులు,హోమ్ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు మరియు లోక్ సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు.గురువారం,ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బాపట్ల మండలం సూర్యలంక దగ్గర నగరవనంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, ఆప్కో చైర్మన్ డా.



సజ్జల హేమలత, జిల్లా అటవీ శాఖ అధికారి కె. వినోద్ కుమార్, జిల్లా అధికారులు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి. గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పార్లమెంటు సభ్యులు, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అధికారులు నగరవనంలో చెట్లను నాటారు. అనంతరం జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజా ప్రతినిధులు,అధికారులు, ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మొక్కలను నరికి వేయడం వలన ప్రపంచంలో ఒక తీవ్రమైన పరిస్థితి ఏర్పడిందని అదే గ్లోబల్ వార్మింగ్ అని ఆయన అన్నారు. గ్లోబల్ వార్మింగ్ వలన సునామి లాంటివి ఏర్పడ్డాయని అన్నారు. వర్షాకాలంలో ఎండలు, ఎండాకాలంలో వర్షాలకు కారణం గ్లోబల్ వార్మింగ్ అని ఆయన అన్నారు. భూమాత మానవునికి కావలసిన అన్ని సౌకర్యాలు ఇచ్చిందని ఆయన తెలిపారు. మానవుడు స్వార్థంతో ఆ వనరులన్నింటినీ నాశనం చేస్తున్నాడని ఆయన అన్నారు.దానివలన వేడి పెరిగిపోతుందని,మంచు పర్వతాలు కరిగిపోతున్నాయని,సముద్రం మట్టం పెరిగిపోతుందని ఆయన అన్నారు. పర్యావరణంలో మార్పులు రావడం మొదలైనాయని ఆయన అన్నారు. దాని ప్రభావం మానవుడి మీద పడిందన్నారు. యునైటెడ్ నేషన్ లో సస్టైన్ డెవలప్మెంట్ రూల్స్ లో 17 సూత్రాలు ఉన్నాయని, అందులో ఏడు సూత్రాలు పర్యావరణ సంబంధించినవేనని ఆయన అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ 2047 నాటికి వికసిత్ భారత్ ఏ విధంగా ఉండాలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్రప్రదేశ్ ఏ విధంగా ఉండాలో చెప్పారని ఆయన అన్నారు. భూమి మీద అడవులు 33శాతం ఉండాలని, భారతదేశంలో కేవలం 25శాతం మాత్రమే ఉన్నాయని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో 21శాతం మాత్రమే అడవులు ఉన్నాయని ఆయన అన్నారు. బాపట్లలో కేవలం 9.84శాతం మాత్రమే ఉందని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని చక్కని వాతావరణంలో ఉంచేందుకు గ్రీన్ కవర్ కింద 2047 నాటికి 50శాతం ఉండేందుకు చర్యలు తీసుకోవడానికి సూచన చేశారని ఆయన తెలిపారు. పర్యావరణాన్ని కాపాడాలి, మొక్కలను నాటాలని ఆయన తెలిపారు. ఆయన పోలీస్ శాఖలో పనిచేసేటప్పుడు 5 సంవత్సరాల్లో కోటి మొక్కలు నాటారని ఆయన గుర్తు చేసుకున్నారు.గ్లోబల్ వార్మింగ్ ద్వారా పాడైపోయిన వాతావరణాన్ని పూర్వ స్థాయికి తీసుకురావడానికి మొక్కలు నాటాలన్నారు. కార్యాలయాలు, పాఠశాలలో, రోడ్లకు ఇరువైపులా, ఖాళీ ప్రదేశాలలో,కాలువల దగ్గర మొక్కలు నాటాలన్నారు. జిల్లాలో గ్రానైట్ తవ్వకాల కారణంగా ఆ ప్రదేశాలను గుంటలమయం చేశారని, ఆ ప్రాంతంలో మొక్కలు నాటాలని భావితరాలకు మంచి వాతావరణాన్ని అందించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ, ప్రకృతిని కాపాడుకోవలసిన అవసరం ఉందని తెలిపారు.అదే విధంగా కాలుష్యాన్ని నివారించడం, పర్యావరణ సమతుల్యతను నిర్వహించడం లక్ష్యంగా పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం అనే అంశం తో పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ ను పూర్తిగా నిర్మూలించాలన్న లక్ష్యంతో కృషి జరుగుతోందని, ఇందులో మనమందరం భాగస్వాములు కావాలని ఆయన అన్నారు.ప్లాస్టిక్ కాలుష్యం వల్ల పర్యావరణ పై తీవ్ర ప్రభావాన్ని చూపుతోందన్నారు. ప్లాస్టిక్‌ని జీవన శైలి నుండి నిషేధించుకోవడం చాలా అవసరమని తెలిపారు. దీనిని నివారించే చర్యలు చేపట్టాలని అన్నారు. ప్లాస్టిక్ వలన నీటి కాలుష్యం తో పాటు భూగర్భ జలాలు కూడా తగ్గిపోతున్నాయన్నారు. మన శరీరంలో కూడా ప్లాస్టిక్ చేరిపోయి వివిధ రకాల క్యాన్సర్ వ్యాధులు రావడానికి కారణం అవుతోందన్నారు.ఇది ఇలాగే కొనసాగిస్తే సహజ వనరులు పూర్తిగా దెబ్బ తినే అవకాశం ఉందని ఆయన అన్నారు. ప్లాస్టిక్ వాడకం పూర్తిగా తగ్గించాలని, ప్లాస్టిక్ కు బదులుగా పునర్వినియోగించే వస్తువులను వాడాలని ఆయన తెలిపారు.ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పర్యావరణ సమతుల్యత కోసం విరివిగా



చెట్లను పెంచాల్సిన అవసరం ఉందన్నారు.మానవుడు పుట్టినప్పటి నుండి చనిపోయే వరకు చెట్ల అవసరం ఉంటుందని ఆయన అన్నారు. చెట్లను నరకడం వలన గ్లోబల్ వార్మింగ్ వస్తుందని ఆయన తెలిపారు.ప్రజలందరూ వారింట్లోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకల చెత్తను వేరుచేసి పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వాలని తెలిపారు. సేకరించిన చెత్తను పారిశుద్ధ్య కార్మికులు ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాలలో వేయాలని ఆయన తెలిపారు.ప్లాస్టిక్ వస్తువులను కొనేవారికి అందజేసి ఆ మొత్తము స్వయం సహాయక సంఘాలకు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలోని 477 పంచాయతీలలో సోలార్ సిస్టం ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవడమైనదని ఆయన తెలిపారు. ఈ విధంగా పర్యావరణాన్ని కాపాడు కుంటూ భవిష్యత్ తరాలకు మంచి ఆరోగ్యాన్ని, ఆనందాన్ని, ఆహ్లాదకర వాతావరణాన్ని అందించేలా మనందరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ పర్యావరణం పై గోడపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులకు, అధికారులకు అటవీ శాఖ వారు జ్ఞాపికలను బహుకరించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అటవీ శాఖ సిబ్బంది, స్వయం సహాయక గ్రూపు సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ,జీవకోటి మనుగడకు మొక్కలు నాటాలి : చీఫ్‌విప్ జీవీ

**వినుకొండ,జూన్5,ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణకు,జీవకోటి మనుగడకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలు నాటాలని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీ.వీ





ఆంజనేయులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా పట్టణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజి మైదానంలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు నాటిన మొక్కలను సంరక్షించాలని ప్రతిజ్ఞ చేయించారు. సీఎం చంద్రబాబునాయుడు హరితాంధ్రప్రదేశ్ ధ్యేయంగా పని చేస్తున్నారని అందులో భాగంగా వనమహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సుభాష్‌చంద్రబోస్, కూటమి నాయకులు నాగశ్రీనురాయల్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ దినోత్సవంలో మొక్కలు నాటిన వర్సిటీ అధికారులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్5, ప్రభాతవార్త:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని గురువారం వర్సిటీలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తాత్కాలిక రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం మాట్లాడారు. సమస్త ప్రాణకోటికి నష్టం కలిగించే భూతాపాన్ని అరికట్టడానికి మొక్కలు నాటడం ఒక్కటే పరిష్కార మన్నారు. సమాజంలోని ప్రతీ ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు చిత్తశుద్ధితో కృషిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయ న్నారు. అనంతరం పర్యావరణ విభాగం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ శాస్త్ర విభాగాధిపతి ఆచార్య ఏవివిఎస్ స్వామి, బిఓఎస్ చైర్మన్ ఆచార్య పి.బ్రహ్మాజీరావు, సిడిఇ తాత్కాలిక డైరెక్టర్ ఆచార్య వి.వెంకటేశ్వర్లు, పరీక్షల తాత్కాలిక కోఆర్డినేటర్ ఆచార్య రామచంద్రన్, ఆచార్య వి.తులసీదాస్, ఎన్ఎస్ఎస్ తాత్కాలిక ప్రోగ్రాం కోఆర్డినేటర్ దివ్యతేజోమూర్తి, ప్రోగ్రాం అధికారులు డి.శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ కళాశాల వైస్-ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి, పర్యావరణ శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ వి.సుభాషిణి, డాక్టర్ సి.హెచ్.సునీత, డాక్టర్ కె.శశిధర్, బాలుర వసతిగృహాల వార్డెన్‌లు డా॥శ్రీనివాసరావు, డా॥ఎన్.బాబు, డా॥ఎన్.ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**-పర్యావరణ దినోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే నసీర్**

**గుంటూరుతూర్పు, జూన్5, ప్రభాతవార్త:** గుంటూరు నగరాన్ని హరితవనంగా తీర్చిదిద్దు తామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గుంటూరులో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మీడియాతో మాటా ్లడారు. గుంటూరు నగరంలో ప్రతి ప్రాంతాన్ని పచ్చదనంగా మారుస్తామని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పర్యావరణాన్ని కాపాడటమంటే మనల్ని మనం కాపాడుకోవడంతో సమానమని తెలిపారు. పర్యావరణానికి చేటు తీసుకొస్తే అది మనల్ని నాశనం చేస్తుందని చెప్పారు. పర్యావరణ మార్పులతో భూమి వేడి పెరుగుతోందని, వర్షాలు తక్కువగా కురుస్తున్నాయని చెప్పారు. ఈ తరుణంలో వృక్షాలను నాటడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, నీటి వనరుల సంరక్షణ వంటి చర్యలు అవసరమని తెలిపారు. గుంటూరు నగరంలో ఐదు లక్షల మొక్కలు నాటే కార్యక్రమం



చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.

# అట్టహాసంగా మక్కెన పదవి ప్రమాణస్వీకారం

**వినుకొండ,జూన్5,ప్రభాతవార్త:** పేదల పాలిటి పెన్నిధిగా,రైతులు, నిరుపేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ పని చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు కింజారపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా జీడీసీసీబి ఛైర్మన్‌గా మక్కెన మల్లికార్జునరావు పదవి ప్రమాణస్వీకార కార్యక్రమం పండగ వాతావరణంలో అట్టహాసంగా గురువారం ఘనంగా జరిగింది. గుంటూరు నందు జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి



అచ్చెన్నాయుడు, చీఫ్‌విప్,వినుకొండ ఎమ్మెల్యే జీ.వీ, టీటీడీ పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి,ఎమ్మెల్యేలు భాష్యం ప్రవీణ్,నక్కా ఆనందబాబు,గ్రంధాలయ ఛైర్మన్ గోనుగుంట్ల



కోటేశ్వరరావు,జెడ్పి ఛైర్మన్,పలువురు ఎమ్మెల్సీలు,జిల్లా ఉన్నతాధికారులు హాజరయ్యారు. బ్రాడీపేటలోని డిసిసిబి కార్యాలయం ఛాంబర్ నందు మక్కెన ఛైర్మన్‌గా ముఖ్య అతిథుల సమక్షంలో సంతకం చేసి పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మక్కెనకు మంత్రి అచె న్నాయుడు, చీఫ్‌విప్ జీ.వీ, ముఖ్య నేతలు పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా వేదిక, విలేకరుల సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సహకార బ్యాంకులకు స్వర్ణయుగంగా కూటమి పాలన సాగుతుందన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతుల ఆదాయం రెట్టింపు చేయడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు పని

**-ముఖ్య అతిథులుగా వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు, చీఫ్‌విప్ జీ.వీ హాజరు**
**-వేలాదిగా తరలివచ్చిన కూటమి నాయకులు,అభిమానులు**
**-పదవికి వన్నె తెస్తాడంటూ నేతల కితాబులు**

చేస్తున్నారన్నారు. సహకార బ్యాంకుల ద్వారా రైతులకు సకాలంలో రుణాలు అందించి మెరుగైన సేవలు అందిస్తామన్నారు. జీ.వీ మాట్లాడుతూ డిసిసిబి ఛైర్మన్‌గా మక్కెన బాధ్యతలు స్వీకరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సమర్థత గల నేత మక్కెన రైతులకు అందుబాటులో ఉండి ఉత్తమ సేవలు అందించి కూటమి ప్రభుత్వానికి మంచి గుర్తింపు తీసుకువస్తారని ఆకాంక్షించారు.



**పదవికి వన్నె తెచ్చేలా పని చేస్తా : మక్కెన**

డిసిసిబి ఛైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ రైతు కుటుంబం నుంచి వచ్చిన తనకు రైతు ఇబ్బందులు తెలుసన్నారు. గత వైకాపా పాలనలో రైతులకు బ్యాంకు రుణాలు సక్రమంగా అందించలేదన్నారు. అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని తద్వారా రైతన్నలు తీవ్రంగా ఇబ్బందులు పడ్డాయని పేర్కొన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతుల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తుందని చెప్పారు. రైతులకు నిత్యం అందుబాటులో ఉండి డిసిసిబి ఛైర్మన్‌గా తన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించి పదవికి వన్నె తెస్తానన్నారు. పదవి ప్రమాణస్వీకారానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వినియోగించుకోవాలి

### నగర మేయర్ రవీంద్ర

**గుంటూరు కార్పొరేషన్,జూన్5,ప్రభాతవార్త:** బహిరంగ మలమూత్ర విసర్జన ప్రజారోగ్యానికి భంగమని, ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వినియోగించుకోవాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. ఐటిసి బంగారు భవిష్యత్



ఆధ్వర్యంలో ఇమ్మానుయేలు పేటలో నిర్మించిన కమ్యూనిటి టాయ్ లెట్స్ ని గురువారం నగర మేయర్, కమిషనర్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు అధికంగా ఉండే ఇమ్మానుయేలు పేటలో ఐటిసి బంగారు భవిష్యత్ వారు కమ్యూనిటి టాయ్ లెట్స్ నిర్మాణం చేయడం అభినందనీయమన్నారు. కమ్యూనిటి టాయ్ లెట్స్ వినియోగం ద్వారా ఆరోగ్యపరంగా ప్రజల జీవితాల్లో మార్పును తీసుకురావడంతో పాటు పరిసరాల పరిశుభ్రతను మెరుగుపరుస్తుందన్నారు.కార్యక్రమంలో ఐటిసి హెచ్ఆర్ మేనేజర్ పవన్, ఎంఎస్కే పిఎం గౌరీ నాయుడు, నారాయణ, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండువగా అష్టోత్తర శత కలశాభిషేకం

**గుంటూరు కల్చరల్,జూన్ 5,ప్రభాతవార్త :** స్థానిక కృష్ణనగర్ 1వ లైనులోని శ్రీగోదా పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి వారి 20వ వార్షిక బ్రహ్మోత్సవాలు ధనకుదరం శ్రీనివాసాచార్యులు వారి ఆధ్వర్యంలో గురువారం ఉదయం వైభవంగా ప్రారంభమైంది.శ్రీ గోదా పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి తిరుమంజన సేవ కనుల పండువగా జరిగింది.తొలుత అర్చక బృందం ఉత్సవ మూర్తులను ఆలయ ప్రాంగణంలో విశేషంగా అలంకరించిన వేదికపైకి మేళతాళాలతో చేర్చారు.అనంతరం విష్వక్సే నారాధన, కలశారాధన,స్వామి అమ్మవార్లకు పంచామృతాలతో,సుగంధ ద్రవ్యాలతో,అష్టోత్తర శత కలశాభిషేకం వేద మంత్రాల నడుమ ప్రజల సంక్షేమం, లోకకళ్యాణాన్ని కాంక్షిస్తూ నిర్వహించారు.విశేష హారతి అనంతరం తీర్థప్రసాద వితరణ జరిగింది.సాయంత్రం అంకురార్పణ, అంకురారోపణ హోమం జరిగాయి.



# చెట్లను సంరక్షించుకోవాలి : ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

**విజయవాడ కార్పొరేషన్,జూన్ 5,ప్రభాతవార్త :** మనకు ఆక్సిజన్ అందించే చెట్లను మనం కాపాడుకోవాలి అని తూర్పు నియోజక వర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడ నగరపాలక సంస్థ అధ్వర్యంలో లయోలా కళాశాల రోడ్డులో జరిగిన



ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకల్లో తూర్పు నియోజక వర్గం శాసనసభ్యులు ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా ఈ సంవత్సరం ప్రధాన అంశం ప్లాస్టిక్ పెను భూతాన్ని తరిమేద్దాం.నగరాన్ని కాలుష్య నగరంగా ఉంచాలంటే ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని ప్లాస్టిక్‌ను డ్రైనేజిలో పారవేయకూడదని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, మనకు ఆక్సిజన్ అందించే మొక్కలను మనం సంరక్షించుకోవాలని,ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి పర్యావరణహితమైన వస్తువులైన గుడ్డ సంచులు,కర్ర బ్యాగులు,జ్యూట్ బ్యాగులు లాంటివి వాడాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను సైడ్ డ్రైనేజీలో పారవేస్తే అవి నగరంలో ఉన్న కాలువలను కలుషితం చేస్తున్నాయి కాబట్టి ప్లాస్టిక్ వ్యర్థాలను డ్రైనేజిలో పారవేయకూడదని ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించే దిశగా అడుగులు వేయాలన్నారు.మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఇప్పటి వరకు 27 కిలోమీటర్ల వరకు ఎవెన్యూ ప్లాంటేషన్ ఉందని, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వీటిని పెంచి నగరంలో 10,160 మొక్కలు నాటి ఎవెన్యూ ప్లాంటేషన్‌ను 55 కిలోమీటర్ల వరకు పొడిగించబోతున్నామని తెలిపారు. మొక్కలను కేవలం నాటడమే కాకుండా వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి భాద్యతని ప్రజలు కూడ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వారి భాద్యతగా మొక్కలను నాటడమే కాకుండా ప్రతి ఒక్కరూ వాటిని సంరక్షించుకొని,నీరు పోసి,వాటి నుండి వచ్చే ఆక్సిజన్ మనకు ఎంతగానో మేలు చేస్తుందని మనం విడిచే వాయువు కార్బన్‌డయాక్సైడ్ అవి పీల్చి కాలుష్యాన్ని తగ్గిస్తాయన్నారు. నగర పరిధిలోని ప్రతి నియోజక వర్గంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కలిపంచడమే కాకుండా ఫ్యాబ్రిక్ ఇన్-ప్లాస్టిక్ అవుట్ స్టాల్స్‌ని ఏర్పాటు చేశారని, కనకదుర్గమ్మ గుడి,పూల మార్కెట్,కాళేశ్వరరావు మార్కెట్,వీఎంసి ప్రధాన కార్యాలయం,కేదారేశ్వరపేట పండ్ల మార్కెట్,సాంబమూర్తి రోడ్ రైతుబజార్,పటమట రైతుబజార్ వద్ద ఈ స్టాల్స్‌ని ఏర్పాటు చేసి ప్రజల వద్ద నుండి ప్లాస్టిక్‌ని సేకరించి వారికి పర్యావరణహితమైన సంచులను పంచుతున్నామని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలో హెచ్‌బి కాలనీ,కరెంట్ ఆఫీస్,సెంట్రల్ నియోజక వర్గంలో పాయకాపురం చెరువు వద్ద అవగాహనా కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు చెన్నుపాటి ఉషారాణి,అడిషనల్ కమీషనర్(ప్రాజెక్ట్స్) డాక్టర్ చంద్రశేఖర్,ప్రాజెక్ట్ ఆఫీసర్(యూసిడి) పి.వెంకటనారాయణ,జోనల్ కమీషనర్ కె.షమీ,ఇంఛార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణనాయక్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీ.సామ్రాజ్యం,మెప్మా ఎఎండి కేవన్ వెంకటేశ్వరరావు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ లాటరీ విధానంలో రాజధాని రైతులకు ప్లాట్ల కేటాయింపు

**విజయవాడ,జూన్5 ప్రభాతవార్త :** ప్రజా రాజధాని అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన 15 గ్రామాలకు చెందిన 116 మంది రైతులకు గురువారం విజయవాడలోని ఏపీ సిఆర్డిఏ కార్యాలయంలో ఈ లాటరీ విధానం ద్వారా 294 రిటర్నబుల్ ప్లాట్లను కేటాయించారు. వీటిలో 197 నివాస ప్లాట్లు కాగా 97 వాణిజ్య ప్లాట్లు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కృష్ణాయపాలెం, నవులూరు 1 2, కురగల్లు 1 2, నిడమర్రు 1 2, పెనుమాక



గ్రామ రైతులకు ఈ లాటరీ నిర్వహించగా..మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తుళ్లూరు 1 2, నెక్కల్లు, అనంతవరం, రాయపూడి 1 2, కొండమరాజుపాలెం, శాఖమూరు, వెంకటపాలెం, వెలగపూడి, మందడం 1 2, పిచ్చుకలపాలెం గ్రామ రైతులకు ఈ లాటరీ విధానంలో ఆన్‌లైన్ ర్యాండమ్ సిస్టం ద్వారా ప్లాట్లను కేటాయించడం జరిగింది. ఈ లాటరీకి హాజరైన రైతులకు ఆన్‌లైన్ ర్యాండమ్ సిస్టం ద్వారా నివాస,



వాణిజ్య ప్లాట్లకు ముందుగా ట్రైల్ రన్ వేసి తర్వాత ప్రత్యక్ష లాటరీ ప్రక్రియను చేపట్టడం జరిగింది. రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతులకు సిఆర్‌డిఏ అధికారులు ప్రొవిజనల్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(ల్యాండ్ అక్విజేషన్) వసంతరాయుడు, ల్యాండ్స్ విభాగం మాట్లాడుతూ.. ప్లాట్లు పొందిన రైతులకు భౌగోళికంగా వారి ప్లాట్లు ఎక్కడ కేటాయించబడ్డాయో వివరించడానికి ప్రత్యేకంగా జి.ఐ.ఎస్. సిబ్బంది, గ్రామ సర్వేయర్లను నియమించామన్నారు. రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కోరారు. ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఎలాంటి రుసుము వసూలు చేయబడదన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జి. భీమారావు, ఎం.శేషిరెడ్డి, ఏ.జి.చిన్నికృష్ణ, పి. పద్మావతి, జి.రవీందర్, కె.స్వర్ణమేరీ, బి.సాయిశ్రీనివాస నాయక్, కె.ఎస్. భాగ్యరేఖ, ఇతర అధికారులు, సిఆర్డిఏ సిబ్బంది పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో స్వచ్ఛ హరితాంధ్ర ప్రతిజ్ఞ



**తిరువూరు, జూన్ 5, ప్రభాతవార్త :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం మరియు వన మహోత్సవం-2025 సందర్భంగా గంపలగూడెం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మొక్కలు నాటారు. ఆ క్రమంలో కొలికపూడి శ్రీనివాసరావు పరిసర ప్రాంత ప్రజనీకముతో, వారితో వున్న అధికారులు తదితరులతో స్వచ్ఛ హరితాంధ్ర కోసం అడుగేద్దాం ప్లాస్టిక్ పెనుభూతాన్ని తరిమేద్దాం ప్రతి ఒక్కరం మొక్కలు నాటుదాం అంటూ ప్రతిజ్ఞ చేయించారు.

# పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ

**గుంటూరు కార్పొరేషన్,జూన్5,ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం తగ్గించుకొని, ప్రత్యామ్నాయంగా గుడ్డ లేదా జనపనార సంచులను వినియోగించాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, నగర ప్రజలను కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు





మొహమ్మద్ నసీర్ అహ్మద్, గల్లా మాధవి, డిప్యూటీ మేయర్ షేక్ సజీలా, ఏపిఐడిసి చైర్మన్ డేగల ప్రభాకర్, అధికారులు, కార్పొరేటర్లు కలిసి స్థానిక కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం నుండి అవగాహన ర్యాలీ, మాస్ క్లీనింగ్ చేపట్టి, జిఎంసి పార్కింగ్ ప్రాంతంలో మొక్కలు నాటి, ప్రజారోగ్య కార్మికులకు జిఎంసి చేపట్టిన ఉచిత మెడికల్ క్యాంప్ ని ప్రారభించారు. ప్రజలకు ఐటిసి వారు అందించిన గుడ్డ సంచులను పంచి, స్వచ్ఛ హరితాంధ్ర కోసం కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేసినారు.అనంతరం గాంధీ పార్క్ దగ్గర రూ.20లకు గుడ్డ సంచులను ఇచ్చే కియాస్క్ మెషిన్ ని, ప్లాస్టిక్, ఈవేస్ట్ కలెక్షన్ పాయింట్స్ ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో ప్రభుత్వంతోపాటుగా ప్రజలకు కూడా భాగస్వాములు కావాలన్నారు. గుంటూరు నగరపాలక సంస్థ తరుపున సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదంకు పటిష్ట చర్యలు తీసుకుంటామని, అందులో భాగంగా ప్రజలకు ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులను అందించే యంత్రాలను నగరంలోని ప్రధాన కేంద్రాల్లో ఏర్పాటు చేస్తామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వినియోగం నిషేధం తప్పనిసరి అని, గుంటూరు నగర పౌరులు భాధ్యతగా నిషేదాన్ని అమలు చేయాలని కోరారు.కమిషనర్ మాట్లాడుతూ, పర్యావరణ దినోత్సవం సందర్భంగా నగరంలో వార్డ్ ల వారీగా మొక్కలు నాటడం, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా తక్కువ ధరకు గుడ్డ సంచులను అందించేలా గాంధీ పార్క్, యన్.టి.ఆర్ స్టేడియం దగ్గర వెండింగ్ మెషిన్లను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. అలాగే 1 కేజీ ప్లాస్టిక్ వ్యర్థాలుఏపిఐడిసి చైర్మన్ ప్రభాకర్ మాట్లాడుతూ మానవాళి ఆరోగ్యానికి ప్లాస్టిక్ వినియోగం ప్రమాదంగా మారిందని, ప్లాస్టిక్ నీరు, ఆహారాన్ని కూడా కలుషితం చేస్తుందన్నారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణను వ్యక్తిగత భాధ్యతగా తీసుకొని రక్షించుకుంటేనే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణంను అందించగలమన్నారు ఇస్తే గాంధీ పార్కు ఎంట్రీ టికెట్ ఉచితంగా అందిస్తామన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని అడ్డుకోవడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని, త్రాగునీటి, భూగర్భ జలాల కాలుష్యాన్ని నివారించడం, డ్రైన్లు, రోడ్లు శుభ్రంగా ఉంచుకోవచ్చని తెలిపారు.తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాదాన్యత నిస్తున్నాయన్నారు. ప్రజల్లో కూడా నో ప్లాస్టిక్ యూజ్ అనే నినాదాన్ని ప్రచారం చేయాలన్నారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, ప్రతి వార్డ్ లో విరివిగా మొక్కలు నాటడం ద్వారా హరిత నగరంగా మార్చుకోవచ్చన్నారు. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ, ప్లాస్టిక్ ఇస్తే గాంధీ పార్క్ ప్రవేశం ఉచితం, ఈవేస్ట్ కలెక్షన్ సెంటర్ల ఏర్పాటు, గుడ్డ సంచులను అందించే యంత్రాలను అందిస్తూ జిఎంసి పర్యావరణ పరిరక్షణకు పలు చర్యలు తీసుకుంటుందన్నారు. పర్యావరణంకు హాని కల్గించే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ని, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సమాజం నుండి పూర్తిగా తొలగించుకోవడానికి ప్రజలు కూడా సహకరించాలన్నారు. పట్టణీకరణతో కాంక్రీట్ జంగిల్ గా మారుతున్న ప్రస్తుత తరుణంలో పశ్చిమ నియోజకవర్గంలో ఈ సీజన్ లో షుమారు లక్షకు మించి మొక్కలు నాటేలా సంకల్పం చేస్తామని తెలిపారు.డిప్యూటీ మేయర్ సజిలా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అంటే మన ఆరోగ్యాలను, జీవితాలను రక్షించుకోటమేనన్నారు. ఏపిఐడిసి చైర్మన్ ప్రభాకర్ మాట్లాడుతూ మానవాళి ఆరోగ్యానికి ప్లాస్టిక్ వినియోగం ప్రమాదంగా మారిందని, ప్లాస్టిక్ నీరు, ఆహారాన్ని కూడా కలుషితం చేస్తుందన్నారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణను వ్యక్తిగత భాధ్యతగా తీసుకొని రక్షించుకుంటేనే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణంను అందించగలమన్నారు.నగరంలో మొక్కలను విరివిగా నాటడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం నిషేధించడం ద్వారా ఆరోగ్యకరమైన పర్యావరణం సాధ్యమవుతుందన్నారు. ఈకార్యక్రమం లో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, చెలికాని సీతారామయ్య, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, డిప్యూటీ కమిషనర్లు, విభాగాధిపతులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**పిడుగురాళ్ల, జూన్ 5 ప్రభాతవార్తః** పిడుగురాళ్ల పట్టణంలో గురువారం శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చెరువుకట్ట బజారులోని వాకింగ్ ట్రాక్ వద్ద కూటమి నేతలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ అధ్యక్షుడు పాండురంగ శ్రీనివాసరావు, మార్కెట్‌యార్డు చైర్మన్ తురకా వీరాస్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఉన్నం ఆంజనేయులు, గురజాల నియోజకవర్గ అధికార ప్రతినిధి, క్లస్టర్ ఇన్‌చార్జి వడ్డపల్లి సాంబశివరావు, పిల్లి చెన్నారావు, మైనార్టీ



సెల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ అమీర్ అలీ, జనసేన మండల అధ్యక్షుడు కామిశెట్టి రమేష్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు వల్లెపు రామకృష్ణ, తెలుగు యువత అధ్యక్షుడు నెకరికంటి శివనాయుడు, 6వ వార్డు ఇన్‌చార్జి, రాష్ట్ర ఎంబీసీ సాధికార సమితి సభ్యుడు బిజ్జిలి వెంకట్రావు, 16వ వార్డు ఇన్‌చార్జి జమ్మిశెట్టి రామకృష్ణ (జెమిని), 12వ వార్డు ఇన్‌చార్జి మొగిలి ఏడుకొండలరావు, 23వ వార్డు ఇన్‌చార్జి బత్తుల వెంకటేశ్వర్లు, మున్సిపల్, సచివాలయ సిబ్బంది, మెప్మా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచక్ర సిమెంటు ఫ్యాక్టరీలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

**కారంపూడి, జూన్ 5 ప్రభాతవార్త:** ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్లాంట్ ఇన్‌ఛార్జి రాజేంద్రప్రసాద్ అన్నారు. కారంపూడి మండలంలోని




స్థానిక శివారులో శ్రీచక్రసిమెంటు కర్మాగారంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కర్మాగారంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్లాంట్ ఇన్‌ఛార్జి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్లాస్టిక్‌ను నివారించి, పర్యావరణానిఇ్న పరిరక్షించుకోవవాలని ఆయన అన్నారు. మొక్కలు నాటడం వల్ల ఆక్సిజన్ ఏర్పడి ప్రతి మానవుని ప్రాణాన్ని కాపాడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత : ఎంపీడీఓ

**కారంపూడి, జూన్ 5 ప్రభాతవార్త:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కారంపూడి మండలం నరమాలపాడు సచివాలయ ప్రాంగణంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరి పాత్ర ఎంతో ముఖ్యమని ప్రతిఒక్కరూ మొక్కలు నాటితేనే మానవజాతికి మనుగడ సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శివకుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మార్వోకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

**కారంపూడి, జూన్ 5 ప్రభాతవార్త:** కారంపూడి మండల తహశీల్దారు వెంకటేశ్వరనాయక్ పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని పలువురు ప్రముఖులు కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కారంపూడి మండల రాయల్ కాప్స్ మండల అధ్యక్షులు పినాదుల పూర్ణయ్య, ఆదినారాయణ కాలనీ ఆర్‌ఎంపీ డాక్టర్ సాయి నాయక్‌లు తహశీల్దారుకు శాలువా కప్పి, పూలదండ వేసి సత్కరించారు. తన శుభాకాంక్షలు తెలిపిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వనమహోత్సవం

**కారంపూడి, జూన్ 5 ప్రభాతవార్త:** కారంపూడి మండలంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వనమహోత్సవాన్ని నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, నీటి కుంటల వద్ద పెద్దఎత్తున చెట్లను నాటారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద, గ్రామసచివాలయాల వద్ద వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మొక్కలు ప్రాణకోటికి జీవనాధారం అని, ప్రతిఒక్కరూ మొక్కలు పెంచాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించి, నారసంచులు, గుడ్డ సంచులు వాడి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు గాడిపర్తి రమాదేవి పూర్ణయ్య మాట్లాడుతూ మండలానికి



చెందిన కొమెర అంకారావును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యావరణ సలహాదారుగా నియమించడం చాలా సంతోషమని, ఇది మన మండలానికి మంచి గుర్తింపుని ఇచ్చిందన్నారు. ఇలాంటి వారిని ప్రోత్సహించి వారి ఆశయాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. వేపకంపల్లి గ్రామంలో బొల్లేడి శ్రీను ఆధ్వర్యంలో, గాదెవారిపల్లెలో బ్రహ్మరెడ్డి, చిన్న ఆంజనేయులు, శ్రీను ఆధ్వర్యంలో, నరమాలపాడు గ్రామంలో ఎంపీడీఓ మొక్కలు నాటారు. వెలుగు సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది, నాయకులు దొడ్డ వెంకటనారాయణ, నర్సింగ్ నాగేశ్వరరావు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, శివకుమార్, రవీంద్ర, కోటేశ్వరరావునాయక్, రామరాజు, వెంకటరమణ, ఫీల్డ్ అసిస్టెంట్లు బాలరాజు, నాగేశ్వరరావు, శివకృష్ణ, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి పరిరక్షణ అందరి ఆశయం కావాలి

**రెంటచింతల, జూన్ 5 ప్రభాతవార్త:** ప్రకృతికి మానవుడికి అవినాభావ సంబంధం ఉందన్న వాస్తవాన్ని గ్రహించి ప్రకృతి పరిరక్షణే అందరి ఆశయంగా కార్యోన్ముఖులు కావాలని విద్యావేత్త నారాయణపురం శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రకృతి సహజ సిద్ధంగా ప్రసాదించిన విలువైన సంపదలు భూమి, గాలి, నీరు, వృక్షాలన్నారు. వీటి మీద ఆధారపడి జీవనం సాగించే మానవులకు తరగని సంపద లభ్యత పర్యావరణాన్ని మొక్కలు నాటడం ద్వారా కాపాడి రాబోయే తరాలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని



అందిద్దామన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో ప్రిన్సిపల్ ఎస్.మోహన్, విద్యుత్తు సబ్‌స్టేషన్లో సిబ్బంది మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మోహన్, విద్యుత్తు అధికారి మస్తాన్‌వలి మాట్లాడుతూ ప్రకృతిలో పుట్టి ఎదిగిన మానవుడు తన స్వార్థం కోసం ప్రకృతిని నాశనం చేయడానికి సిద్ధపడటం వల్లే పర్యావరణానికి ముప్పు వాటిల్లి మానవ వినాశనానికి దారితీయడం జరుగుతుందన్నారు. సకల జీవరాసులకు ప్రాణాధారమైన పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వాడకం తగ్గించి, చెట్లను పెంచి మన భవిష్యత్ తరాల సంపూర్ణ ఆరోగ్యానికి పునాదులు వేద్దామని సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏపీసీపీడీసీఎల్ సిబ్బంది వేణు, రాజు, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా సమావేశం

**మంగళగిరి, జూన్ 5, ప్రభాతవార్త :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఈనెల 7వ తేదీ ఎమ్మార్పీఎస్ పురిటి గడ్డ ఈదుమూడి నాగులుప్పలపాడు మండలం, ఒంగోలు జిల్లా గ్రామంలో జరిగే చారిత్రక ఎమ్మార్పీఎస్ పునరుజ్జీవోత్సవం ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావదినం నేపథ్యంలో ఆంధ్ర రాష్ట్ర పర్యటనలో భాగంగా ఈ నెల 13 న మంగళగిరి నగరంలో గుంటూరు జిల్లా సమావేశం జరుగుతుందని



వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఏటుకూరి విజయ్ కుమార్ మాదిగ మాదిగ ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా గురువారం మంగళగిరి నగరంలో జరిగిన ఈ కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్రీగల్ సెల్ కన్వీనర్ న్యాయవాది చిలువూరు నాగరాజు మాదిగ ,జిల్లా నాయకులు కొమరాల శ్రీనివాసరావు మాదిగ, పులి దాసు మాదిగ, కట్టేపోగు బాబురావు మాదిగ, కుక్కమళ్ళ శేఖర్ మాదిగ, వలేటి భూషణం మాదిగ, ఇశ్రాయేలు మాదిగ, పచ్చల శ్రీధర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## 8న జీవధ్వజ పున: ప్రతిష్ఠా మహోత్సవం

**పొన్నూరు, జూన్ 5,ప్రభాతవార్త:** చేబ్రోలు మండల పరిధిలోని శలపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ చంద్రశేఖరస్వామి జీవధ్వజ పున : ప్రతిష్ఠా మహోత్సవం ఈ నెల 8వ తేదీ ఉదయం 7.49గంటలకు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పలు పూజాధికార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ



కార్యక్రమాల్లో గుంటూరు పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖా సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌లు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ప్రతిష్ఠా మహోత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు.

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ

**పొన్నూరు, జూన్ 5,ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతూ పలు వైద్యశాలల్లో చికిత్స పొందుతున్న టిడిపి నాయకులను, కార్యకర్తలను ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ గురువారం పరామర్శించారు. మండల పరిధిలోని ఆరెమండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచి, టిడిపి నాయకుడు గరిగంటి సాయిబాబు అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకొన్న నరేంద్రకుమార్ వైద్యశాలకు వెళ్ళి సాయిబాబును పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. మామిళ్ళపల్లి గ్రామానికి చెందిన



యువనాయకుడు నూదా వంశీకృష్ణ అనారోగ్యంతో వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఈయనను కూడా ధూళిపాళ్ళ వైద్యశాలకు వెళ్ళి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకొన్నారు. నరేంద్రకుమార్ వెంట టిడిపి మండల యువత అధ్యక్షుడు మొవ్వా వెంకటకృష్ణ తదితరులున్నారు.

## గెలాక్సీ ఎస్ 25అల్ట్రాపై అద్భుతమైన ధరను ప్రకటించిన సామ్‌సంగ్

**విజయవాడ, జూన్ 5, ప్రభాతవార్త :** గెలాక్సీ ఎస్ 25అల్ట్రాను రు.117999 లకు అందిస్తున్నట్లు భారతదేశంలో అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ వినియోగదారు సాంసంగ్ ఇండియా ప్రతినిధులు తెలిపారు. కొనుగోలుదారులకు నోకాస్ట్ ఈఎంఐని కూడా అందిస్తున్నామన్నారు.

## జగ్గాపురం గ్రామంలో వైభవంగా ప్రతిష్ఠా మహోత్సవం

**యడ్లపాడు, జూన్ 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని జగ్గాపురం గ్రామంలో గ్రామస్థుల సహకారంతో శ్రీ సిద్ది గణపతి అలయం, శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహం, గ్రామ సెంటరు



వద్ద సీతలాంబ ప్రతిష్ఠా మహోత్సవం గురువారం భక్తిశ్రద్దలతో నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలతో విగ్రహ ప్రతిష్ఠాపన, ద్వజారోహన చేశారు. హోమపూజల్లో దంపతులు




పాల్గొన్నారు. గ్రామస్తులతోపాటు పరిసర గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరు కావటంతో గ్రామంలో అధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తిగేయాలతో కోలాటం బృందం సందడి చేశారు. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, తహశీల్దార్ విజయశ్రీ, ఎంపీడీవో హేమలతాదేవి, చిలకలూరిపేట గ్రామీణ సీఐ సుబ్బనాయుడు, ఎస్సై శివరామకృష్ణ, స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. పెద్దఎత్తున అన్నదానం చేశారు. పోలీసులు వాహనాల రద్దీని క్రమబద్దీకరించి శాంతిభద్రతలు పర్యవేక్షించారు. కార్యక్రమంలో ముద్దన నాగేశ్వరరావు, పున్నారావు, పోపూరి వెంకటేశ్వర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పర్యావరణ దినోత్సవ ర్యాలీ

**యడ్లపాడు, జూన్ 5, ప్రభాతవార్త :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని మైదవోలు గ్రామంలో అసిస్ట్ మరియు ఐటిసి బంగారు భవిష్యత్ కార్యక్రమాన్ని సంయుక్తంగా నిర్వహించారు. ఐఇసి పోస్టర్ అవిష్కరణ, మొక్కలు నాటడం, గ్రామంలో ర్యాలీ



మరియు రోడ్లను శుభ్రపరిచే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ముఖ్య అధికారులు ఎంపీడీవో హేమలతాదేవి, ఐటిసి ఫ్యాక్టరీ మేనేజర్ కట్టా పూర్ణ చందర్, హెచ్‌ఆర్ మేనేజర్ బాలాజీ గ్రామ టీడీపీ నాయకుడు పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటిల్ గ్రీన్ ఆధ్వర్యంలో మట్టి పరీక్షలు

**యడ్లపాడు, జూన్ 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కోట గ్రామంలో డిజిటల్ గ్రీన్ సంస్థ గురువారం రైతులకు మట్టి పరీక్షల ప్రాధాన్యతను వివరించి మరియు రైతుల యొక్క మట్టి నమూనాలను ఐఐఆర్ఆర్ అభివృద్ధి చేసిన మట్టి పరీక్షల కిట్ల సహాయంతో పరీక్షించి వాటి ఫలితాలను అప్పటికప్పుడే రైతులకు అందజేసారు. అలాగే రైతులకు మట్టి పరీక్షకు మట్టి నమూనాని ఏవిధంగా




సేకరించాలో వివరించారు. గ్రామ సర్పంచ్ హాఫీజ్ బేగ్ సంస్థ నిర్వాహకులను అభినందించారు. గ్రామంలో రైతులకు ఉపయోగపడేలా ఒక మట్టి పరీక్ష కిట్టును అందజేసి రైతులకు శిక్షణ అందివ్వవలసినదిగా కోరారు. వారి కోరిక మేరకు సంస్థ గ్రామ సభ్యుడైన షాకీర్‌కు కిట్టును అందజేసి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సంస్థనప్రతినిధి యశోద మరియు మస్తాన్ వలి, రైతులు పాల్గొన్నారు.

## 8న పోలీసు సంస్కరణలపై చర్చా గోష్టి

**గుంటూరుతూర్పు,జూన్5,ప్రభాతవార్త:** జనచైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన ఆదివారం ఉదయం 11 గంటలకు గుంటూరు లోని జన చైతన్య వేదిక హాలులో రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఏబి వెంకటేశ్వరరావుతో పోలీస్ సంస్కరణలపై ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా పోలీస్ సంస్కరణల అవసరం, పోలీస్ వ్యవస్థ కు స్వయం ప్రతిపత్తి, పోలీస్ వ్యవస్థలో



రాజకీయ జోక్యం ,విచారణలో భాగంగా బల ప్రయోగం అవసరమా? ఆధునికత నూతన సాంకేతికత వినియోగం తదితర అంశాలపై రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఏబి వెంకటేశ్వరరావు గుంటూరు నగరంలోని పలు పౌర సంస్థలు, ప్రజా సంఘాలు, మేధావులతో చర్చిస్తారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కోరుకొనే ప్రజాస్వామ్య వాదులందరూ చర్చగోష్టి లో పాల్గొని పోలీస్ సంస్కరణలపై చర్చించాలని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత : మోహన్ రావు

**పెదనందిపాడు జూన్ 5 (ప్రభాతవార్త)** పర్యావరణాన్ని పరిరక్షించు కోవాల్సిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని, ధరణి పచ్చని




అడవులతో ఆరోగ్యంగా ఉంటేనే జీవరాశికి మనుగడ, భవిష్యత్ సజావుగా సాగుతుందని ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం పెదనందిపాడు శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో మోహనరావు మాట్లాడుతూ మానవుల అనాలోచిత చర్యల వల్ల పర్యావరణానికి వాటిల్లుతున్న అనర్థాల గురించి ప్రజలకు తెలియజేసేందుకు ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమ విభాగం 1973 నుండి ఏటా జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆధునిక జీవనశైలికి తోడు మానవాళి అవసరాల కోసం చేపడుతున్న చర్యలు భూమి, నీరు, గాలి, పర్యావరణ వ్యవస్థలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని, ఇటువంటి చర్యలను కట్టడి చేయడంతో పాటు, పర్యావరణ హితకరమైన సేద్య విధానాలను మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విరివిగా చెట్లు నాటడం, ప్లాస్టిక్ కవర్ల నిషేధం, ఘన వ్యర్థాలను నిర్మూలించడం, ప్రజా రవాణా ను వినియోగించడం, సేంద్రీయ ఎరువులు వాడడం, అడవులను కాపాడుకోవడం, ఎడారీకరణను నిరోధించడం, కరువును తట్టుకునే శక్తిని పెంపొందించడం వంటి లక్ష్యాలతో ప్రపంచ దేశాలు ముందుకు సాగాలని పేర్కొన్నారు. ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకురాలు పి సుభాషిని, విశ్రాంత ఉపాధ్యాయులు శిఖ శామ్యూల్ బాబు, గారపాటి రమేష్ , ఎస్ సుజాత, కె మంజుల, పలువురువిద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం-పెంచుదాం

### -డిపో మేనేజర్ అజితకుమారి

**పొన్నూరు, జూన్ 5,ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి, పెంచుదామని ఆర్టీసి డిపో మేనేజర్ తుమ్మపూడి అజితకుమారి పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆర్టీసి డిపో ఆవరణలో గురువారం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా అజితకుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక మొక్కను దత్తత తీసుకొని పెంచితే హరితహారాన్ని పెంచవచ్చన్నారు. ప్రస్తుతం గుబురు శాతం తక్కువగా ఉందన్నారు.గుబురు శాతాన్ని పెంచాల్సిన అవసరం



ఎంతైనా ఉందన్నారు. తరిగి పోతున్న అడవులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. ఆర్టీసి సిబ్బంది కూడా వారి పరిధిలో మొక్కలను నాటి, వాటిని పెంచే వరకు బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి కండక్టర్లు, డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### -ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు

**పొన్నూరు, జూన్ 5,ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం మండల పరిధిలోని కసుకర్రు, పచ్చలతాడిపర్రు గ్రామాల్లో భారీ ఎత్తున వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ చంద్రశేఖర రావు మాట్లాడుతూ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు వనమహోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు చెప్పారు. పర్యావరణ పరిరక్షణను



ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలన్నారు. ప్రకృతికి హాని చేసే ప్లాస్టిక్‌ను పూర్తిగా విడనాడాలన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడంతోపాటు వాటిని పెంచే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ సుభాషిణి, మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, గణిపిశెట్టి రామకృష్ణ, బొప్పన బాపనయ్య, చలమశెట్టి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెగా డిఎస్సీ నిర్వహణ కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,జూన్5,ప్రభాతవార్త: మెగా డిఎస్సీ నిర్వహణ కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని, ఏళ్ల తరబడి అమలుకు నోచుకోని మెగా డిఎస్సీ మార్గం సుగమమైందని, కూటమి పార్టీల ఎన్నికల హామీ ఆచరణ సాధ్యం కానున్నదని మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి అన్నారు. గురువారం ప్రత్తిపాటి నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు జరిగే మెగా డిఎస్సీ ఆన్‌లైన్ పరీక్ష నిర్వహణకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఉపాధ్యాయ పోస్టులైన ఎస్జీటి,పిఈటి,స్కూల్ అసిస్టెంట్, టిజిటి, పిజిటి సహా మొత్తం 16,347 పోస్టుల భర్తీకి కీలకమైన ఆన్‌లైన్ పరీక్షలకు పాఠశాల విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని అన్నారు. ఈనెల 6నుంచి వచ్చేనెల 6 వరకు ఏపిడిఎస్సీ 2025 జరగనున్న అన్ని పరీక్షలు సక్రమంగా సకాలంలో నిర్వహించి ఆగస్ట్ రెండువారానికి కొత్త టీచర్లకు నియామక పత్రాలు అందించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3,53,598 మంది అభ్యర్థులు మొత్తం 5.67 ధరఖాస్తులు సమర్పించినట్లు విద్యాశాఖ వెల్లడించిందని అన్నారు.



**లోకేష్ ప్రణాళిక, దూరదృష్టి వల్లే ప్రశాంతంగా మెగా డిఎస్సీ నిర్వహణ**

డిఎస్సీ నిర్వహణకు ఉన్న అడ్డంకులు, ప్రతిబంధకాలను తొలగించేందుకు విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలతో లోకేష్ పలుమార్లు చర్చించారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి అన్నారు. గత ప్రభుత్వ పాలకుల మూర్ఖపు నిర్ణయాలతో గాడితప్పిన రాష్ట్ర విద్యావ్యవస్థను నిలబెట్టేందుకు క్రమశిక్షణ, సత్ప్రవర్తనతో కూడని నాణ్యమైన విద్యాభోదనే లక్ష్యంగా మంత్రి లోకేష్ ఎంతో కృషి చేశారన్నారు. పది,ఇంటర్ ఫలితాలు మనమిత్ర యాప్ ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చారని అన్నారు. గత ప్రభుత్వం అనాలోచితంగా ఇచ్చిన జిఓ 117కు ప్రత్యామ్నాయంగా జీఓ విడుదల చేయాలని అధికారులను ఆదేశించారని తెలిపారు. విద్యాకిట్లపై ప్రభుత్వ చిహ్నాలు, నాయకుల బొమ్మలకు స్థానం లేకుండా చేశారని, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పేరిట ఆయన చిత్రం మాత్రమే ముద్రించిన కిట్ల పంపిణి సకాలంలో పూర్తి చేయాలని మంత్రి లోకేష్ ఇప్పటికే అధికారులకు సూచించారని అన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు అందించే కిట్లలో పాఠ్యపుస్తకాలు, రాతపుస్తకాలు, నిఘంటువు, వర్క్‌బుక్స్, యూనిఫామ్, బెల్టులు, బూట్లు ఉండనున్నాయన్నారు. ఆగస్ట్‌లో నిర్వహించబోయేవివిధ రాష్ట్రాల విద్యామంత్రుల కాంక్లేవ్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్న పట్టుదలతో లోకేష్ అన్నిశాఖల అధికారులకు ఇప్పటికే కీలక సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. పాఠశాలలు పున: ప్రారంభమయ్యేనాటికివిద్యాకిట్లు విద్యార్థులందరికి అందేలా విద్యాశాఖాధికారులను మంత్రి లోకేష్ అప్రమత్తం చేశారని, పాఠశాలల నిర్వహణలో కూడి లోకేష్ తనదైన ముద్ర వేశారని, విద్యార్థుల ఆలోచనలు, వారి భవిష్యత్ గురించి తప్ప మరే ఆలోచనలవైపు మళ్లకుండా సరికొత్త బోధనలకు మంత్రి లోకేష్ శ్రీకారం చుట్టారని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

## పరిశ్రమలకు 5.72 కోట్ల రాయితీ నగదు విడుదల

**- 202 సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు అనుమతులు మంజూరు**

**బాపట్ల,జూన్05,ప్రభాతవార్త:** జిల్లాను పారిశ్రామిక రంగంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ జె. వెంకటమురళి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పరిశ్రమల ఎగుమతుల కమిటీ సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు జిల్లాలో పరిశ్రమల కోసం 202 దరఖాస్తులు చేసుకోగా కమిటీ పరిశీలించి దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేసిందన్నారు. 186 పరిశ్రమలకు రూ.5.72 కోట్ల రాయితీ సొమ్ము మంజూరైనట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను నెలకొల్పుటకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. పరిశ్రమల స్థాపనకు దరఖాస్తులు దాఖలు చేసుకున్న వారికి స్థలాల కేటాయింపులపై ప్రాంతాలను పరిశీలించాలన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు స్థలాలు కేటాయించాలని ఆర్డీవోలను ఆదేశించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో రాష్ట్రం ప్రథమ స్థానం సాధించేందుకు జిల్లా నుంచి అధికారులు కృషి చేయాలని కోరారు. ఇప్పటికే వివిధ విభాగాలకు సంబంధించిన అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించినట్లు తెలిపారు. జిల్లాలోని ప్రాధాన్య



రంగాలకు సంబంధించిన వార్షిక పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వై.రామకృష్ణ, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నరసింహారావు, నాబార్డు డీడీఎం రవికుమార్, ఎల్ డి యం శివ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, ఫ్యాప్సియా సభ్యులు భక్తవత్సలం, తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి వేళల్లో చోరీలు చేస్తున్న దొంగలు అరెస్టు

**- రూ33,50,000 సొత్తు స్వాధీనం**

**చిలకలూరిపేట,జూన్5,ప్రభాతవార్త:** చిలకలూరి పేట రూరల్ పరిధిలో రాత్రి వేళలో పలు చోరిలకు పాల్పడ్డ దొంగలను రూరల్ సిఐ సుబ్బనాయుడు అత్యంత చాకచక్యంగా, అతి తక్కువ వ్యవధిలోనే కేసును ఛేదించి దొంగలను అరెస్ట్ చేశారు. ఇటీవల మండలంలోని కమ్మవారి పాలెం గ్రామంలోని ఒక ఇంట్లో జరిగిన చోరి కేసును ఛేదించి ముద్దాయిని అరెస్ట్‌చేశారు. ఈ కేసులో 380 గ్రాములు బంగారం, 6 కేజీల వెండిని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ 33,50,000 ఉంటుందని వారు తెలిపారు. మొత్తం 5 చోరీ కేసులలో దొంగలను పల్నాడు జిల్లా పోలీసులు అరెస్ట్ చేసినట్లు వారు తెలిపారు. కాగా గురువారం నరసరావుపేటలో జరిగిన నేరసమీక్ష కార్యక్రమంలో జిల్లా ఎస్పి కె శ్రీనివాసరావు రూరల్ సిఐ బి సుబ్బనాయుడిని, ఎస్ఐ అనిల్‌ను అభినందించారు.




## బక్రీదు పండుగ భక్తి శ్రద్ధలతో నిర్వహించాలి

**పిట్టలవానిపాలెం,జూన్05,ప్రభాతవార్త:** పవిత్ర బక్రీదు పండుగను ముస్లిందరులు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని చందోలు ఎస్ఐ



ఎం.వి శివ కుమార్ అన్నారు.గురువారం చందోలు గ్రామంలో ఇస్లాంపేట మసీదు కమిటీ పెద్దలతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సహోదరులందరూ భక్తి శ్రద్ధలతో పండగను నిర్వహించుకోవాలన్నారు.

## జీడీసీ ఎమ్మెస్ ఛైర్మన్‌గా వడ్రాణం బాధ్యతలు స్వీకరణ

**పొన్నూరు, జూన్ 5,ప్రభాతవార్త:** జీడీసీ ఎమ్మెస్ ఛైర్మన్‌గా వడ్రాణం హరిబాబు గురువారం జిల్లా కేంద్రంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. పొన్నూరు మండలం, వడ్డిముక్కల గ్రామానికి చెందిన వడ్రాణం హరిబాబు మొదటి నుండి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కట్టుబడి ఉండడంతో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆశీస్సులతో జీడీసీ ఎమ్మెస్ ఛైర్మన్ పదవి వరించింది. వడ్రాణం హరిబాబు రాష్ట్రస్థాయిలో టిడిపి పార్టీలో వివిధ పదవుల్లో పనిచేశారు. పార్టీకి అంకితభావంతో పని చేస్తాడనే పేరు ఉండడంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,యువనేత నారా లోకేష్‌లు వడ్రాణంను జడీసీ ఎమ్మెస్ ఛైర్మన్ పదవిలో నియమించారు. బాధ్యతలు స్వీకరించిన వడ్రాణం హరిబాబు మాట్లాడుతూ తాను గ్రామీణ రైతు కుటుంబంలో నుంచి వచ్చిన వ్యక్తిగా రైతులు పడే బాధలు, వారి ఇబ్బందులను దగ్గరగా చూశానని, వారికి తన పరిధిలో ఏ మేరకు సహాయపడగలమో ఆ మేరకు సహాయపడతానని చెప్పారు. తనకు అప్పగించిన పదవిని చిత్తశుద్ధితో నిర్వహించి పదవికి వన్నె తేవడమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. పార్టీ అధిష్ఠానం తనపై ఏ బాధ్యత పెట్టినా అంకితభావంతో పనిచేయడమే తనకు తెలిసిన కర్తవ్యమన్నారు. రైతులకు ఏ ఇబ్బంది వచ్చిన తనను కలవవచ్చన్నారు. తన పరిధిలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.



## మొక్కలు నాటండి కాలుష్యాన్ని అరికట్టండి

**పెదకూరపాడు, జూన్ 5 ప్రభాతవార్త :** మండల పరిధిలోని హుస్సేన్‌నగర్ గ్రామంలో సేద్యపు కుంటల వద్ద టిడిపి మండల నాయకులు నెల్లూరి మల్లి మొక్కలు నాటారు. ప్రపంచ పర్యావరణ దినోత



వం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఇంటికి ఒక మొక్క నాటి పర్యావరణాన్ని రక్షించాలని ఆయన కోరారు. రోజు రోజుకు కలుషితమైపోతున్న వాతావరణాన్ని రక్షించాలంటే మొక్కలు పెంచాలని ఆయన అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిడిసిసి బ్యాంక్ ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన మక్కెన మల్లిఖార్జునరావును అభినందించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

చిలకలూరిపేట,జూన్5,ప్రభాతవార్త: జిడిసిసి బ్యాంక్ ఛైర్మన్‌గా మక్కెన మల్లిఖార్జునరావు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ హాజరై మక్కెన మల్లిఖార్జునరావుని అభినందించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ జిల్లా రైతులు తీవ్ర ఇబ్బందులతో ఉన్నారని, వారికి రుణ సదుపాయాలు, ఎరువులు తదితర సహాయ సహకారాలు అందించాలని జిడిసిసి బ్యాంక్ ఛైర్మన్ మక్కెన మల్లిఖార్జునరావుని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్‌తో పాటు నాయుడు రమేష్, గడిపూడి దశరథరామయ్య, దొప్పలపూడి అప్పారావు, చాపలమడుగు రవి తదితరులు పాల్గొని అభినందించారు.



## చందోలు ఆలయములలో వన మహోత్సవము

**పిట్టలవానిపాలెం,జూన్05,ప్రభాతవార్త:** మొక్కలను నాటటం వలన ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణకు పాటు పడుతుందని చందోలు బండ్లమ్మ దేవస్థానములు కార్య నిర్వహణాధికారి జి నరసింహామూర్తి



అన్నారు.గురువారం చందోలు గ్రామంలో గల ఆలయాలలో ప్రపంచ పర్యావరణ మహోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలలో దేవత మొక్కలను నాటడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో చందోలు ఎస్సై ఎం శివకుమార్ కుటుంబ సమేతంగా ముఖ్య అతిథిగా పాల్గొని ఆలయ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ

## పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**చిలకలూరిపేట,జూన్5,ప్రభాతవార్త:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని



పురపాలక సంఘం ఆధ్వర్యంలో గురువారం 7వ వార్డు ప్రత్తిపాటి పుల్లారావు బైపాస్ లో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, కమీషనర్ పి శ్రీహరిబాబు, సిబ్బంది మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్లాస్టిక్ నిషేదిత ఆంధ్రప్రదేశ్ చేయాలని సంకల్పంతో నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటి సియం పవన్‌కళ్యాణ్, చిలకలూరిపేట అభివృద్ధి ప్రధాత, మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో మొక్కలు నాటటం జరిగిందని తెలిపారు. అనంతరం పర్యావరణాన్ని పరిరక్షించాలని అందరూ ప్రతిజ్ఞచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ అబ్దుల్ రహీం, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, కౌన్సిలర్లు బేరింగ్ మౌలాలి, చెమిటిగంటి పార్వతి, కొత్త కుమారి,కూనల ప్రమీల, జంగా సుజాత, కంచర్ల కరుణ, కనమర్లపూడి తిరుమల, రాయని హరిత, టిడిపి నాయకులు మల్లిబాబు, అజారుద్దిన్, బ్రహ్మస్వాములు, షేక్ బాజీ, అరె మల్లి, కొత్త కోటేశ్వరరావు, జరీనా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది

**బావట్ల,జూన్05,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సకాలం పూర్తి అయిన ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఘోరంగా విఫలం అయిందని మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి అన్నారు.గురువారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారం కోసం అమలు కాని హామీలను ఇచ్చి రాష్ట్ర ప్రజలను కూటమి ప్రభుత్వం తీవ్రంగా అన్యాయం చేసిందన్నారు.రాష్ట్ర ప్రజల మోహన్ రెడ్డి మెడికల్ కళాశాల నిర్మాణ పనులు చెపట్టారు నిలిచిపోయిన మెడికల్ కాలేజ్ నిర్మాణ పనుల పై స్థానిక శాసనసభ్యుడు దృష్టి పెట్టాలని అవసరమైతే ముఖ్యమంత్రి వద్దకు వివిధ పార్టీ నాయకులను తీసుకుని వెళ్లి నిర్మాణ పనులు ప్రారంభమైయ్యే విధంగా చర్యలు తీసుకోవలన్నారు.విద్యను, వైద్యాన్ని వ్యాపారంగా మార్చే చంద్రబాబు అంత తెలివితేటలు జగన్మోహన్ రెడ్డి కి లెవన్నారు.తెనాలిలో దళిత యువ కులను పోలీసులు కొట్టడం



సంక్షేమాన్ని తుంగలో తొక్కి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. జగన్మోహన్ రెడ్డి పేరు చెప్పి కాలయాపన చేయకుండా మీరు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సూచించారు. బాధ్యతగల ప్రతిపక్షంగా సమస్యలపై పోరాడుతామని పేర్కొన్నారు.అభివృద్ధి అంటే చిన్న రోడ్డు వేసి ప్రకటనలు, ప్రచారాలు చేసుకోవడం కాదన్నారు. తన హాయాంలో బాపట్లలో విశాలమైన రోడ్లను నిర్మించానని ఎక్కడ తాను ప్రచారాలు చేసుకో లేదన్నారు.ప్రజలకు సదుపాయాలు కల్పించాలే కానీ గొప్పలు చెప్పుకోవడం ప్రచారాలు చేసుకోవడం సరియైనదికాద న్నారు.బాపట్ల జిల్లా కెంద్రంగా తీర్చిదిద్దటమే కాకుండా జిల్లా తలమానికంగా ఉండేటటువంటి మెడికల్ కళాశాల నిర్మాణాలను గత ప్రభుత్వం చేపట్టిందన్నారు.మెడికల్ కళాశాల నిర్మాణం తన స్వార్థం కోసం కాదని నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలనే లక్ష్యంతోనె జగన్ దారుణమని కోర్టులు ఉంది దేనికని చట్టాన్ని వీరే చేతుల్లో తీసుకొని ఎవరిని భయపెట్టాలని చూస్తున్నారు ఈ రెడ్ బుక్ రాజ్యాంగంలో పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి తెనాలి వెళ్తే విమర్శించే నాయకులు ఒంగోలులో నేర చరిత్ర ఉన్న టిడిపి నాయకుడు చనిపోతే ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు వెళ్లి పరామర్శించడం తప్పు కాదా అని ప్రశ్నించారు. చనిపోయిన టిడిపి నేత మీద క్లిన్ చిట్ ఉందా నేర చరిత్ర కదా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో 64 లక్షల పెన్షన్లు మంజూరు చేస్తే కూటమి ప్రభుత్వం 61 లక్షల పెన్షన్లు మాత్రమే ఇచ్చిందని ఆయన ఎద్దేవ చేశారు.ఇప్పటికైన రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామిలను నెరవెర్చాలని ఆయన అన్నారు. ఈ కార్యాక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు చేజర్ల నారాయణరెడ్డి, నక్కా వీరారెడ్డి, కోకి రాఘవరెడ్డి, యర్రయ్య,కొక్కిలిగడ్డ చెంచయ్య, ఏడుకొండల రెడ్డి, జోగి రాజా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్సీ అభ్యర్థుల సమస్యలను పరిష్కరించాలి

**పెదకూరపాడు, జూన్ 5 ప్రభాతవార్త :** డిఎస్సీ అభ్యర్థుల సమస్యలను పరిష్కరించాలని పెదకూరపాడు నియోజకవర్గ బీసీవై పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆర్కే యాదవ్ డిమాండ్ చేశారు. డిఎస్సీ అభ్యర్థుల సమస్యలను పరిష్కరించాలని విజయవాడ ధర్నా చౌక వద్ద నిరుద్యోగులకు అండగా నిలబడాలని, శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న భారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్ పట్ల దురుసుగా ప్రవర్తించిన సి.ఐ. సత్యనారాయణపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా డిజిపి చర్యలు తీసుకోవాలని ఆర్కే యాదవ్ కోరారు.

## రైతులకు శాస్త్రవేత్తల సూచనలు

**పెదకూరపాడు, జూన్ 5 ప్రభాతవార్త :** కృషి విజ్ఞాన్ కేంద్రం వారి ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప యాత్ర పెదకూరపాడు గ్రామంలో గురువారం నిర్వహించారు. కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ ప్రధాన శాస్త్రవేత్త అయిన డాక్టర్ పి.వెంకటేశ్వర్లు ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి, డ్రోన్ల యొక్క ఉపయోగం గురించి రైతులకు తెలియజేశారు. కృషి విజ్ఞాన కేంద్రం లాం ఫామ్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్



ఎం.గంగాదేవి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వ్యవసాయ, అనుబంధ రంగాల పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈ నామ్ పోర్టల్ వినియోగం, కిసాన్ సారధి టోల్ ఫ్రీ నెంబర్ గురించి వివరించారు. ఉద్యానశాఖలో అమలవుతున్న పండ్లతోటలు, పూల తోటలకు ఇచ్చే సబ్సిడీల వివరాలను ఉద్యానాధికారి యు.శ్రీనిత్య తెలియజేశారు. పశుసంవర్ధకశాఖలో అమలవుతున్న వివిధ పథకాలను వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ పి.శ్రీదేవి తెలియజేశారు. వ్యవసాయ శాఖలో అమలవుతున్న పిఎం కిసాన్, మట్టి నమూనాల సేకరణ, 50 శాతం రాయితీపై పచ్చి రొట్ట విత్తనాల పంపిణీ, వ్యవసాయ యాంత్రీకరణ మొదలైన పథకాల గురించి మండల వ్యవసాయ అధికారి ఐ.శాంతి తెలియజేశారు. జీవ శిలీంధ్ర నాసిని అయిన ట్రైకోడెర్మా విరిడి ప్యాకెట్లను కృషి విజ్ఞాన కేంద్రం లాంఫామ్ వారు రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు బి.జ్యోతి, పి.ధనలక్ష్మి, షేక్.హసన్ బాజీ పాల్గొన్నారు.

## వేలాది మందితో సామూహిక యోగా విజయవంతం

**నరసరావుపేట, జూన్ 5 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు రాష్ట్ర స్థాయి యోగాంధ్ర కార్యక్రమాన్ని గురువారం స్థానిక కలెక్టరేట్ పేరెడ్ గ్రౌండ్స్ నందు ప్రారంభించారు. కార్యక్రమానికి వివిధ ప్రభుత్వశాఖల అధికారులు,



వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా పేరెడ్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో ఎస్పీ కె.శ్రీనివాసరావు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు పాల్గొని మాట్లాడారు. యోగా పై ప్రజల్లో అవగాహన పెరిగిందని కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. జిల్లాలో చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాల ద్వారా యోగా వలన కలిగే లాభాలను ప్రజలు తెలుసుకున్నారన్నారు. యోగా అనేది నెల రోజుల కార్యక్రమంగా భావించవద్దన్నారు. ప్రతి ఒక్కరూ రోజు అర్ధగంట సేపు యోగాసనాల కోసం సమయం కేటాయించాలన్నారు. గత రెండు వారాలుగా జిల్లాలో చేపడుతున్న యోగాంధ్ర కార్యక్రమాలకు ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జీవితంలో రోజువారి చేసే కార్యక్రమాలు యోగాకు కనెక్ట్ ఉంటాయన్నారు. చిన్నచిన్న పనులకు యంత్రాలను వాడటం తగ్గించాలన్నారు. శారీరక శ్రమను నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ప్రతి రోజూ యోగా చేయడం వలన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యంగా యువకుల్లా ఉంటారన్నారు. ఎస్పీ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ యోగా క్రమశిక్షణతో కూడిన జీవన విధానం అన్నారు. క్రమశిక్షణ లేకపోతేనే రక్తపోటు, మధుమేహం వంటివి వస్తాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో మొక్కలు నాటిన విద్యార్థులు

**నరసరావుపేట, జూన్ 5 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు గురువారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి కరీమ్, డైరెక్టర్ షరీఫ్‌లు పాల్గొని మాట్లాడారు. సీమ తంగేడు, తెల్లమద్ది, రేల, శీతాఫలం, యర్రతురాయి జాతి మొక్కలను 260కు పైగా కేసానుపల్లి గ్రామ పరిధిలో నాటడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఇంజనీరింగ్ విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారన్నారు. కళాశాల ఛైర్మన్ షేక్.మీరావలి మాట్లాడుతూ 2025వ సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఆధారం చేసుకొని ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టాలని, మొక్కలను పెంచాలని సూచించారు. పర్యావరణాన్ని కాపాడుకుంటే భవిష్యత్తు తరాలకు ఇచ్చే పెద్ద ఆస్థి అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.నాగమల్లేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నరసరావుపేట డిపో నుండి శ్రీకాళహస్తి, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్‌కు బస్సు సర్వీసులు

నరసరావుపేట, జూన్ 5 ప్రభాతవార్త : నరసరావుపేట డిపో నుండి ఈ నెల 9వతేదీ సోమవారం పౌర్ణమి సందర్భంగా శ్రీకాళహస్తి, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్‌కు ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేశామని డిపో మేనేజర్ గురువారం తెలియజేశారు. అరుణాచలం గిరి ప్రదక్షిణ కొరకు డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేశామన్నారు. 9వతేదీ రాత్రి 10 గంటలకు బస్సు బయలుదేరుతుందన్నారు. 10వతేదీన శ్రీకాళహస్తి, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శించుకోవడం జరుగుతుందన్నారు. 11వతేదీ ఉదయం 4 గంటలకు అరుణాచలం చేరుకుంటామన్నారు. గిరి ప్రదక్షిణ అనంతరం అరుణాచలేశ్వరుని దర్శించుకొని అదే రోజు సాయంత్రం నరసరావుపేటకు బయల్దేరి 12వతేదీ తెల్లవారుజామున డిపోకు బస్సు చేరుతుందన్నారు. టిక్కెట్ ధర ఒక్కొక్కరికి రూ.2550 లుగా నిర్ణయించడం జరిగిందన్నారు. వివరాలకు : 73828966041 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ఆశీర్వాద్ ఆటాకు ప్రముఖ నటి స్నేహ క్యాంపెయిన్

**అమరావతి, జూన్ 5, ప్రభాతవార్త :** భారతదేశ ప్రముఖ గోదుమపిండిగా పేరుబడ్డ బ్రాండ్ ఆశీర్వాద్ ఆటాకు దక్షిణ భారతంలో క్వాలిటి సర్టిఫికేట్ పేరిట నాణ్యతా హామీని అందిస్తున్నట్లు ఐటిసి ఫుడ్స్ స్టేపుల్స్ అండ్ అడ్జసెన్సీస్ అధికారి అనుజ్‌కుమార్ రుస్తగి చెప్పారు. ఈ హామీకోసం రూపొందించిన టివిసిలో ప్రముఖ నటి స్నేహ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారన్నారు.

## ఆక్సిలో ఫిన్సర్వ్ నుండి ఇండియాఎడ్

**విజయవాడ, జూన్ 5, ప్రభాతవార్త :** భారతదేశంలో విద్యపై దృష్టి సారించిన ఎన్‌బిఎఫ్‌సి ఆక్సిలో ఫిన్సర్వ్.. వడ్డీ లేని పాఠశాల, ట్యూషన్ ఫీజు ఫైనాన్సింగ్ సొల్యూషన్ అయిన ఇండియాఎడ్'ను ప్రారంభించినట్లు ప్రకటించింది. విద్యకు నిధులు అందించే విధానాన్ని పునర్నిర్వచించటానికి రూపొందించిన ఇండియాఎడ్ విద్యార్థులు విద్యా సంస్థలు ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లను పరిష్కరిస్తుందని ఆక్సిలో ఫిన్సర్వ్ దేశీయ రుణాల చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ఆనంద్ సుబ్రమణ్యం తెలిపారు.

## చిప్స్ కళాశాల్లో పర్యావరణ దినోత్సవం

**గుంటూరు విద్య,జూన్ 5,ప్రభాతవార్త :** స్థానిక నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ వారి ఆధ్వర్యంలో హనుమయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ సైన్సెస్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ విభాగం,ఏజిఎస్- ఐటిసి డబ్ల్యూఓడబ్ల్యూ ఆర్గనైజేషన్ సంయుక్తంగా పర్యావరణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర,ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.అంతేకాకుండా డబ్ల్యూఓడబ్ల్యూ ప్రతినిధులు గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ మరియు ఇతర సిబ్బంది



హాజరయ్యారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విద్యాదర మాట్లాడుతూ విద్యార్థులకు ప్రస్తుతం పర్యావరణం వివిధ కారణాల వల్ల కాలుష్యానికి గురవుతుందన్నారు.కార్యక్రమంలో డబ్ల్యూఓడబ్ల్యూ ప్రతినిధులు విద్యార్థినీ విద్యార్థులకు పర్యావరణాన్ని కాపాడుకోవడం గురించి వివరించారు.విద్యార్థులు వారి వారి గృహ పరిసరాల్లో మొక్కల్నినాటే విధంగా ప్రోత్సహించడంతో పాటు చిత్రలేఖనంలో కూడా పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధరతో పాటు ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## సిఆర్‌డిఏ కమిషనర్ కన్నబాబు

**విజయవాడ,జూన్5,ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సి ఆర్ డి ఏ కమిషనర్ కె .కన్నబాబు పిలుపునిచ్చారు.. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడ సిఆర్డిఏ కార్యాలయంలో కమిషనర్లు మొక్కలు నాటారు.. ఈ సందర్భంగా కమిషనర్ కన్నబాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నిబద్ధతతో కృషి చేయాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించి వ్యాధి రహిత సమాజాన్ని నిర్మించాలని కోరారు. ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్లాస్టిక్ ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించేందుకు పెద్ద ఎత్తున ప్రజలు అవగాహన పెంపొందిస్తున్నామన్నారు.





ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. దైనందిక మానవాళి ఉపయోగించే ప్లాస్టిక్ ఇతర జీవుల మనుగడను దెబ్బతీస్తుందన్నారు. ప్లాస్టిక్ తదితర ఘన వ్యర్థాలను ఆవులు ఇతర జీవులు తినడం వల్ల మరణానికి చేరువవుతున్నాయన్నారు జీవితంలో మొక్కలు నాటి స్వచ్ఛ హరితాంధ్ర అభివృద్ధికి తోడ్పడతానని ప్రతిజ్ఞ చేయించారు. అదనపు కమిషనర్ నవీన్ మాట్లాడుతూ ముప్పుగా పరిగణిస్తున్న ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా అందుబాటులో ఉన్న వస్తువులను వినియోగించుకునేందుకు ప్రజలంతా ముందుకు రావాలన్నారు. సామాజిక అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో ప్లాస్టిక్ మేకింగ్ వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది. విజేత విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు"BEAT **Plastic Pollution"** ఇతివృత్తంతో ఏపీ సిఆర్డిఏ కార్యాలయంలో "ప్రపంచ పర్యావరణ దినోత్సవ" కార్యక్రమంవిజయవాడలోని సిఆర్డిఏ కార్యాలయంలో "ప్రపంచ పర్యావరణ దినోత్సవ" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. "BEAT Plastic Pollution" ఇతివృత్తంతో నిర్వహిస్తున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో..తొలుత సిఆర్డిఏ కమిషనర్ కె.కన్నబాబు ఐఏఎస్ గారు, అదనపు కమిషనర్లు మల్లారపు నవీన్ ఐఏఎస్ గారు, జి. సూర్యసాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్ గారు సిఆర్డిఏ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం..సిఆర్డిఏ అధికారులు, సిబ్బందితో డైరెక్టర్(అఫీస్ మేనేజ్మెంట్) వల్లభనేని శ్రీనివాసరావు గారు స్వచ్ఛ హరితాంధ్ర అభివృద్ధికి తోడ్పడతానని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పర్యావరణానికి పెనుభూతంగా తయారైన ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం అదనపు కమిషనర్ జి. సూర్యసాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్ గారు మాట్లాడుతూ..ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. దైనందిన జీవితంలో మానవాళి వినియోగించే ప్లాస్టిక్..ఇతర జీవుల మనుగడను దెబ్బ తీస్తోందన్నారు. ప్లాస్టిక్ తదితర ఘనవ్యర్థాలు తినడం వల్ల ఆవులు, ఇతర జీవులు మరణానికి చేరువ అవుతున్నాయన్నారు. మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నిబద్ధతతో కృషి చేయాలన్నారు.అదనపు కమిషనర్ మల్లారపు నవీన్ ఐఏఎస్ గారు మాట్లాడుతూ..మానవాళి మనుగడకు ముప్పుగా పరిణమిస్తున్న ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా అందుబాటులో ఉన్న వస్తువులను వినియోగించేందుకు ప్రజలంతా ముందుకు రావాలన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని "BEAT Plastic Pollution" థీమ్‌తో సిఆర్డిఏ, అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్(ఏడిసిఎల్), PgMC సిబ్బంది పిల్లలకు సిఆర్డిఏ పర్యావరణ, సామాజిక అభివృద్ధి విభాగం(నిళీలీగి) ఆధ్వర్యంలో పోస్టర్ మేకింగ్, వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన బాలలకు సిఆర్డిఏ అదనపు కమిషనర్లు మల్లారపు నవీన్ ఐఏఎస్ గారు, జి. సూర్యసాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్ గారు బహుమతులు అందజేశారు. బహుమతులతో పాటు పర్యావరణ సహిత చేతిసంచులు, మొక్కలు, విత్తన బంతులను బాలలకు అందజేశారు. సిఆర్డిఏలోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొని పర్యావరణ పరిరక్షణకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని సంతకాలు చేశారు.

# పి4 మార్గదర్శల నమోదులో బాపట్ల జిల్లా ప్రథమ స్థానం

**బాపట్ల,జూన్5,ప్రభాతవార్త:** పి4 మార్గదర్శకుల నమోదులో బాపట్ల జిల్లా 60 శాతం పురోగతి సాధించి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పి4, యోగాంధ్ర, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలపై అనుబంధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లతో గురువారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్గదర్శిలతో గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించి పి4 అమలుపై ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇప్పటి వరకు మూడు వేలమంది మార్గదర్శిలు పి4లో నమోదైనట్లు తెలిపారు.బంగారు కుటుంబాలను మార్గదర్శిలు ఎంపిక చేసుకోవడం,దత్తత చూసుకోవడంపై అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఎంపీడీవో, తహసిల్దార్, డిప్యూటీ ఎంపీడీవో, డిప్యూటీ తహసిల్దార్, వెలుగు ఏపీఎంలు కమిటీగా ఏర్పడి సమన్వయంతో పని చేయాలన్నారు.ఈ ప్రక్రియను క్షేత్రస్థాయిలో అమలు చేసే బాధ్యత మండల స్థాయి అధికారులపై ఉందన్నారు. ముందుగా ఏడాది వార్షికాదాయం రూ.50 లక్షలకు మించి, చట్టబద్ధంగా పన్ను చెల్లించే వారినే మార్గదర్శిలుగా నమోదు చేయాలన్నారు. ముందస్తుగా బంగారు కుటుంబాలకు అవసరతలు, సహాయం ఎలా కావాలో, ఎలాంటి సహాయం కోరుతున్నారో గుర్తించి, మార్గదర్శిలతో అనుసంధానించాలన్నారు. తద్వారా మార్గదర్శిలు ఎలా



సహాయం చేస్తున్నారో, బంగారు కుటుంబాలకు అవసరతలు తీరుతున్నాయా, మరి ఏదైనా అవసరం ఉందేమో అనే అంశాలపై దస్త్రాలలో పొందుపరచాలన్నారు. అలాగే మార్గదర్శిలు, బంగారు కుటుంబాలను అనుసంధానిస్తూ గ్రామ స్థాయిలో వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేయాలన్నారు. బల్లికురవ, జెపంగులూరు మండలాలలో నూరు శాతం మార్గదర్శిల నమోదు పూర్తి చేయడంపై సదరు అధికారులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. యువ జనాభా పెరుగుదల కొరకు ఏపీలో పిల్లలను కనడంపై రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ప్రజాభిప్రాయ సేకరణ లక్ష్యాలను చేరుకోవాలన్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా మడ అడవుల మొక్కలు నాటడానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జులై నెలలో బాపట్ల జిల్లాకు రానున్నారని కలెక్టర్ చెప్పారు. ఐటిసి కంపెనీ 80,000 మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తుండగా, ఆ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రిపాల్గొంటారన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి 70 కిలోమీటర్ల బాపట్ల తీర ప్రాంతం వెంబడి మడ అడవుల మొక్కలను పెంచాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందన్నారు.2029 సంవత్సరం నాటికి 30 పచ్చదనం పెరగడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. జిల్లాలో 3,300 హెక్టార్లలో మొక్కలు నాటాలని లక్ష్యం కాగా, అందులో 2,300 హెక్టార్లలో ఉద్యాన వన మొక్కలు నాటాలన్నారు. ఈ నేపథ్యంలో అటవీశాఖ నర్సరీల ద్వారా 4.13లక్షల మొక్కలు సిద్ధంగా ఉంచామన్నారు. సముద్రతీర ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా 86 వేల ఎకరాలలో కేవలం మడ అడవుల మొక్కలు నాటాలని కేంద్రం మార్గ నిర్దేశం చేసిందన్నారు.యోగాంధ్ర కార్యక్రమాలలో బాపట్ల జిల్లా నుంచి 5.24 లక్షల మంది ప్రజలు సభ్యులుగా నమోదయాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు మరొక 70 వేల మందిని సభ్యులను చేర్చాలని ఆదేశించారు. యోగాంధ్ర కార్యక్రమాలలో బాపట్ల జిల్లా ఏడో స్థానంలో నిలిచిందన్నారు. ప్రతి గ్రామంలో యోగాంధ్ర ర్యాలీలు ఈనెల ఆరవ తేదీన నిర్వహించాలని సూచించారు. ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లాలన్నారు.అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో సిపిఓ శ్రీనివాసరావు, డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్, డ్వామా పిడి విజయలక్ష్మి, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసి నాగిరెడ్డి, డిఇఓ పురుషోత్తమరావు, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి మూల్యాంకన లోపాలపై విద్యార్థుల ఆందోళ

**- పోలీసులకు, విద్యార్థి నేతలకు నడుమ తీవ్ర వాగ్వివాదం తోపులాట..**

**-ఉద్రిక్తత నడుమ పాఠశాల విద్యా కమిషనర్‌కు వినతిపత్రం సమర్పణ**

**మంగళగిరి, జూన్ 5, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యిందని వైయస్సార్సీపీ పార్టీ స్టూడెంట్ వింగ్ రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య, వర్కింగ్



ప్రెసిడెంట్ రవిచంద్ర మండిపడ్డారు. పదవ తరగతి వార్షిక పరీక్షల మూల్యాంకనంలో లోపాలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళగిరిలోని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కి వినతిపత్రం సమర్పించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ పదోతరగతి జవాబుపత్రాల మూల్యాంకనం ప్రహసనంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో మూల్యాంకనం పూర్తి చేయాలంటూ టీచర్లపై ఒత్తిడి తెచ్చిన విద్యాశాఖ, ఇప్పుడు జరిగిన తప్పులకు అదే టీచర్లను బాధ్యులను చేసి చేతులు దులుపుకునేందుకు ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు. అన్ని సబ్జెక్టుల్లో 90 శాతం మార్కులు సాధించిన మెరిట్ విద్యార్థులు ఒక్క సబ్జెక్టులో మాత్రం కేవలం 5, 10, 20 మార్కులతో ఫెయిలైపోయినట్టు ఫలితాలు వెలువడ్డాయి. వారు తిరిగి రీకౌంటింగ్ కి దరఖాస్తు చేసుకుంటే 90 శాతం మార్కులు సాధించడం చూస్తే మూల్యాంకనం ఎంత లోపభూయిష్టంగా జరిగిందో అర్థం అవుతుంది. పోలీసులతో వాగ్వివాదాలు, తోపులాటల అనంతరంగ తీవ్ర గందరగోళ పరిస్థితుల నడుమ, "ఎలాంటి ఫీజు లేకుండా కోరిన ప్రతి విద్యార్థి జవాబు పత్రాలను రీవాల్యుయేషన్ చేయాలని.. తుది ఫలితాలు వచ్చేంతవరకూ టెన్త్ మార్క్స్ ప్రాతిపదికగా చేస్తున్న అడ్మిషన్లను కొన్నిరోజులపాటు నిలిపివేయాలని.. బాధ్యులైన అందరిపైనా చర్యలు చేపట్టాలని" కోరుతూ పాఠశాల విద్యా డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డికి వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ నాయకులు వినతిపత్రం సమర్పించారు.

## తెదేపా రాష్ట్ర కార్యాలయం పై దాడి కేసులో ఆళ్ల రామకృష్ణారెడ్డికి ముందస్తు బెయిల్

**మంగళగిరి, జూన్ 5, ప్రభాతవార్త :** టిడిపి రాష్ట్ర కార్యాలయం పై దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసం చేసిన కేసులో 127వ నిందితునిగా ఉన్న మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి ముందస్తు బెయిల్ మంజూరు చేసిన సిఐడి కోర్టు. అలాగే25 వేల పూచీతతో బెయిల్ సిఐడి కోర్ట్ బెయిల్ మంజూరు చేయడం ఆళ్ల రామకృష్ణారెడ్డికి రోజు విడిచి రోజు సిఐడి కోర్టు ఎదుట హాజరు కావాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఆల రామకృష్ణారెడ్డిని ఇటీవలే సిఐడి 127వ నిందితుడిగా పేర్కొన్న సంగతి తెలిసిందే.



## పర్యావరణాన్ని కాపాడుకుంటే ఆరోగ్యాన్ని పొందవచ్చు : కలెక్టర్, ఎమ్మెల్యే

**నరసరావుపేట, జూన్ 5 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎమ్మెల్యే డాక్టర్



చదలవాడ అరవింద్‌బాబు లు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ అరుణ్‌బాబు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుతో పాటు ఎస్పీ కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు. మొక్కలు నాటి ఈ సందర్భంగా వారు మాట్లాడారు. యోగాంధ్ర, వన మహోత్సవం వంటి కార్యక్రమాలతో ప్రజలను చైతన్యవంతులను చేయడం సంతోషంగా ఉందన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం మనందరి బాధ్యత అన్నారు. కాలుష్యాన్ని తగ్గించి మంచి గాలిని అందించే చెట్లను కాపాడుకోవాలన్నారు. ప్రతి ఏడాది వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించడంతో పాటు ప్రపంచ పర్యావరణ దినోత్సవ ప్రతిజ్ఞ చేస్తున్నామని కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు అన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ మురళీ, జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణప్రియ, ఆర్డీవో మధులత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంపార్టీ జెండా ప్రజలకు అండ : ఎమ్మెల్యే చదలవాడ

**రొంపిచర్ల, జూన్ 5 ప్రభాతవార్త :** అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశంపార్టీ జెండా



ప్రజలకు అండ అని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మండలంలోని రొంపిచర్ల, సంతగుడిపాడు గ్రామాలలో తెలుగుదేశంపార్టీ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఏడాది పూర్తి చేసుకున్న కూటమి పాలన ప్రజలకు బ్రహ్మాండంగా సేవలందిస్తుందన్నారు. సంక్షేమ పథకాలతో పాటు గొప్పగా అభివృద్ధిని చేయడం అద్భుతమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్ఫూర్తి కొనసాగిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ అభివృద్ధిని మరింత ప్రోత్సహించాలని, ప్రభుత్వానికి తోడుగా నిలవాలన్నారు. రొంపిచర్ల మండలంలో పార్టీకి అద్భుతమైన బలాన్ని అందించేది కార్యకర్తలేనని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, పార్టీ నాయకులు వాసిరెడ్డి రవి తదితరులు ఉన్నారు.

## విజయవాడ కార్పొరేషన్ పరిధిలో వార్డ్,సర్కిల్ స్థాయిలలో యోగాంధ్ర పోటీలు

**విజయవాడ కార్పొరేషన్,జూన్ 5,ప్రభాతవార్త:** మే 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా వార్డ్,సర్కిల్ స్థాయి యోగా పోటీలు విజయవాడ నగరపాలక సంస్థ స్థాయిలో జరుగనున్నట్లు మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. వార్డ్ స్థాయి విజేతలు సర్కిల్ స్థాయికి,సర్కిల్ స్థాయి విజేతలు జిల్లా స్థాయికి,జిల్లా స్థాయి విజేతలు రాష్ట్ర స్థాయికి అర్హత సాధిస్తారని ఆయన తెలిపారు. ఆసనాల ప్రదర్శన(సూర్య నమస్కార్ ఛాలెంజ్,ప్రాణాయామం,మెడిటేషన్),ఆర్టిస్టిక్ యోగా(యోగా సాంగ్,యోగా పెయింటింగ్,యోగా స్కిట్,రోల్‌ప్లే),వైజా ్రనిక్ యోగా(యోగా క్విజ్,యోగా పోస్టర్,యోగా స్లోగన్,యోగా ఎస్సే),యోగా షార్ట్ ఫిల్మ్,యోగా ఫొటోగ్రఫీలో పోటీలు జరుగుతాయని, గ్రూప్ విభాగంలో సింక్రనైజ్డ్ గ్రూప్ యోగా,మిక్స్‌డ్ ఏజ్ గ్రూప్ యోగా పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. జూనియర్ గ్రూప్ (10-18 ఏళ్ళు),యంగ్ గ్రూప్ (19-35 ఏళ్ళు),సీనియర్ గ్రూపు (35 ఏళ్ళు ఆపైన),కేటగిరీల్లో పోటీలు జరుగుతాయని,వార్డు స్థాయి పోటీలు మే 26 నుండి 30వ తేదీ వరకు జరిగాయని, ప్రస్తుతం సర్కిల్ స్థాయిలో యోగా పోటీలు,నిపుణులు,యోగ గురువులు,న్యాయ నిర్ణేతగా,ఈ పోటీలనను విజయవాడ నగరపాలక సంస్థ నిర్వహిస్తోందని ఆయన పేర్కొన్నారు.

## చెట్లను పెంచటంతో పర్యావరణం పరిరక్షించుకోవచ్చు

**-ఎంపీపీ భీమవరపు పద్మావతి**

**కొల్లిపర,జూన్ 5 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచటం వలన ప్రజారోగ్యానికి మేలు జరుగుతుందని ఎంపీపీ



భీమవరపు పద్మావతి అన్నారు.గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో అధికారులతో కలసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పద్మావతి మాట్లాడుతూ చెట్లను పెంచటం వలన పర్యావరణం పరిరక్షించుకోవచ్చన్నారు. ఈవోపి ఆర్‌డి భార్గవ్ మాట్లాడుతూ వర్షాలు పడాలంటే చెట్లను తప్పనిసరిగా పెంచాలన్నారు.కార్యక్రమంలో పరిపాలనాధికారి ప్రతాపరెడ్డి,సీనియర్ అసిస్టెంట్ శ్రీవాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**-తెదేపా మండలం అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి**

**ఎ కొండూరు, జూన్ 5, ప్రభాతవార్త :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఇజిఎస్) ద్వారా ఎ కొండూరు మండలం రామచంద్రాపురం కోమటికుంట గ్రామాల మధ్యలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వనం మనం కార్యక్రమంలో భాగంగా గురువారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణ వాతావరణ సమతుల్యం మానవ మనుగడకు చెట్లు ఎంతో అవసరమని చెట్లు నాటడం ద్వారా సకాలంలో వర్షాలు కురుస్తాయని అందువల్ల ప్రతి ఒక్కరు చెట్లు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని గడ్డి కృష్ణారెడ్డి కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ లీడర్లు సూరెడ్డి పిచ్చేశ్వరరావు, ఒంటేరు రామారావు పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇండక్షన్ కుక్కర్ల పంపిణీ

విజయవాడ, జూన్ 5, ప్రభాతవార్త : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భారత ప్రభుత్వం విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి భాగస్వామ్య సంస్థ ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ భాగస్వామ్యంతో ఏపి ప్రభుత్వం నేషనల్ ఎఫిషియెంట్ కుకింగ్ ప్రోగ్రాం మొదటి దశలో రాష్ట్ర వ్యాప్తంగా వున్న అంగన్ వాడీ కేంద్రాలకు 11,400 ఇండక్షన్ కుక్‌టాప్‌లు స్టీల్‌పాత్రల పంపిణీ కార్యక్రమాన్ని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌లు ప్రారంభించారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఈపంపిణీ జరుగుతుందని వక్తలు తెలిపారు. జాతీయ స్థాయిలో కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ప్రారంభించిన గో ఎలక్ట్రిక్ కార్యక్రమం కింద ఈ పంపిణి చేయనున్నారు.



## అయ్యప్పస్వామి ఆలయ శంఖుస్థాపన మహోత్సవంలో పాల్గొన్న మర్రి

**నాదెండ్ల, జూన్5, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామంలో జరుగుతున్న అయ్యప్పస్వామి ఆలయ శంఖుస్థాపన మహోత్సవానికి శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధ్యక్షులు మండలనేని వెంకటేశ్వర్లు, గురస్వామి తులం పూర్ణచంద్రరావు, కాట్రు శ్రీనివాస రావు, గడిపూడి దశరథ రామయ్య, మాదినేని చంద్రమౌళి, కెల్లంపల్లి రెడ్డియ్యామాస్టర్, సిద్దు హనుమంతురావు, వెంకటేష్, చక్రవరం శివరాజు పాల్గొన్నారు.



## వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**చిలకలూరిపేట, జూన్5, ప్రభాతవార్త:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో పెదనందిపాడు రోడ్డులో ఉన్న సాంఘీక సంక్షేమ బాలుర వసతి గృహంలోసమితి సభ్యులు సత్యనారాయణ, కాపు వెంకట్రావు, వాసుదేవ మాష్టార్, బ్రహ్మం, గోపాల్ తదితరులు మొక్కలునాటారు.



## విద్యుత్తు షాక్‌తో మహిళ మృతి

**నాదెండ్ల,జూన్5,ప్రభాతవార్త:** మండలంలోని అమీన్‌సాహెబ్ పాలెంలో గురువారం విద్యుత్ షాక్‌తో రాపూరి చెంచమ్మ (45) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. వేరొకరి ఇంటిలో పని చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియవలసి ఉన్నది.



## ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగం తగ్గించే మార్గాలను అన్వేషించాలి

**గుంటూరు కల్చరల్,జూన్ 5,ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మేముసైతం అంటూ పా్లస్టిక్ వినియోగం తగ్గించే మార్గాలను అన్వేషించి ఆచరణలో పెట్టాలని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న పర్యావరణ పరిరక్షణ ఉద్యమకారులు,పర్యావరణ ప్రేమికులు విజ్ఞప్తి చేశారు.స్థానిక అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్‌కు దూరంగా ఉందాం! పదిమందికి ప్రచారం చేద్దాం అన్న అంశంపై కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో గుడ్డ సంచులను పంపిణీ చేశారు.పర్యావరణ పరిరక్షణ ఉద్యమకారులు, యోగాచార్యులు అచ్యుత ఇందు శేఖర్ మాట్లాడుతూ ప్లాస్టిక్‌తో కాలుష్యం అంతకంతకూ పెరిగిపోతుందని ప్లాస్టిక్ వ్యర్థాలు చాలా వరకు జలవనరుల్లో చేరుతుండడం అతిపెద్ద సమస్యగా మారిందని అవి అక్కడ సూక్ష్మరేణువులుగా విచ్ఛిన్న మవుతున్నాయన్నారు. పర్యావరణ ప్రేమికుడు,మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ ఇటీవల కాలంలో అందుబాటులోకి వస్తున్న బయోప్లాస్టిక్ వస్తువులతోపాటు గుడ్డసంచులు,జనపనార బ్యాగులు,విస్తర్లు,పేపరు గ్లాసులు,తదితర ప్రత్యామ్నాయాలు వాడాలన్నారు.అనంతరం సభకు హాజరైన వారందరికీ గుడ్డ సంచులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో విశ్రాంత ఇంజనీర్ సదాశివమ్,అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తదితరులు ప్రసంగించారు.



## నగరవనంలో మొక్కలు నాటిన మండల న్యాయసేవా కమిటీ

**మాచర్ల, జూన్ 5 ప్రభాతవార్త:** మాచర్ల శ్రీశైలం రహదారిలో ఉన్న నగరవనంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మాచర్ల మండల న్యాయసేవా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ కల్యాణ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా ప్లాస్టిక్ మహమ్మారి వల్ల భూమి, నీరు కలుషితమవుతుందని, ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం నగరవనంలో స్వయంగా మొక్కలు నాటి, ఎరువు వేసి నీరు పోశారు. ఈ సందర్భంగా మాచర్ల ఫారెస్ట్ రేంజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ నగరవనంలో అనేక మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తున్నామని, అంతేకాకుండా కొన్ని రకాల ఔషధ మొక్కలు కూడా ప్రజల సౌకర్యార్థం నాటి వాటిని సంరక్షిస్తున్నామన్నారు. ప్రభుత్వ సహకారంతో నగరవనాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. మాచర్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు తమవంతు బాధ్యతగా మీ పుట్టిన రోజున, పెళ్లిరోజున మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, ప్రజల్లో దీనిపై అవగాహన కల్పించాలన్నారు. స్వామివివేకానంద ఛారిటబుల్ ట్రస్టు ఫౌండర్, ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ పచ్చని చెట్లు, పంటపొలాలు, గలగలపారే సెలయేర్లు ఇవి ప్రకృతి మనకు ఇచ్చిన సంపదని, వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది గుంజె వరప్రసాద్, న్యాయవాది శేషిరెడ్డి, అటవీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

**-మాజీ సర్పంచ్ బ్రహ్మారెడ్డి**

**కొల్లిపర,జూన్ 5 ప్రభాతవార్త:** విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని మాజీ సర్పంచ్ బ్రహ్మారెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని తూములూరు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సమావేశం జరిగింది.లైబ్రరియన్ సత్యమ్మ అద్యక్షతన జరిగిన సభలో బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పోటీ పరీక్షలకు కూడా గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.లైబ్రరియన్ సత్యమ్మ మాట్లాడుతూ గ్రంథాలయాల ద్వారా నూతన పరిజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు.అంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గ్రామపెద్దలు బహుమతులు అందజేసారు.అదేవిధంగా గ్రంథాలయాధికారి సాంబశివనాయక్ ఆధ్వర్యంలో మున్నంగి,కొల్లిపర లైబ్రరియన్ సుబ్బారావు,తూములూరు లైబ్రరియన్ సత్యమ్మ ఆధ్వర్యంలో గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాలు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆట పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు.ఆయా కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు పాల్గొన్నారు



## పర్యావరణ రక్షణకు జయహో వాకర్స్ క్లబ్‌సేవలు ప్రశంసనీయం

**విజయవాడ, జూన్ 5, ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణకు కాటన్ బ్యాగులు ఉచితంగా పంపిణీ చేసిన జయహో వాకర్స్ క్లబ్ వారిని సిఐ లక్ష్మి నారాయణ అభినందించారు. ప్లాస్టిక్ సంచుల వాడకంతో పెరుగుతున్న పర్యా వరణకాలుష్యాన్ని నివారించడానికి గురువారం క్లబ్ ప్రెసిడెంట్ కొల్లా జయశ్రీ పూల, పండ్ల కొట్లు వారితో పాటు సత్యనారాయణ పురం పోలీస్‌స్టేషన్లో కూడా ప్రచారం నిర్వహించారు. అనంతరం కాటన్ బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ సెక్రటరీ రమాదేవి పాల్గొన్నారు.



## ప్రభుత్వం నిరుద్యోగులను ఆదుకోవాలి

**విజయవాడ, జూన్ 5, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని నిరుద్యోగులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని నవ్యాంధ్రప్రదేశ్ నిరుద్యోగసంఘం గౌరవ రాష్ట్రాధ్యక్షులు డా మానేపల్లి హెచ్‌వివి మూర్తి కోరారు. విజయవాడలో గురువారం జరిగిన రాష్ట్రస్థాయి నిరుద్యోగుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధితో కూడిన విద్యనందించాలని, నిరుద్యోగులకు వెంటనే ఫించన్ ఇవ్వాలని లేకుంటే త్వరలో ఉద్యమాలు చేసి సాధించుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో సంఘం నేతలు ఎన్ పావని ప్రసన్న, బి సరోజిని, బి సౌదామిని, రాజేశ్వరి, లత, శ్రీదేవి, రవికుమార్ పాల్గొన్నారు.



# లెదర్‌పార్కు ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించిన తైవాన్ దేశ ప్రతినిధులు

**మాచర్ల, జూన్ 5 ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు మాచర్ల మండలం రాయవరం గ్రామ పరిధిలో లెదర్ పార్కు ఏర్పాటుకు సర్వేనెంబరు 795/3 లో 155 ఎకరాల ప్రభుత్వ భూమిని



ప్రైమ్ ఏషియా కంపెనీ తరఫున తైవాన్ దేశ పారిశ్రామికవేత్తలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల తహశీల్దారు బి.కిరణ్‌కుమార్, రాయవరం గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వేయర్లు వారికి పారిశ్రామిక వేత్తలకు స్థలాన్ని చూపించారు. ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుకు అనువైందని, విద్యుత్తు, నీటి వసతులు, రోడ్డు రవాణా అనుకూలంగా ఉన్నాయని వారికి వివరించారు.

# ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తాం: ఆర్టీసీ జోనల్ ఛైర్మన్

**మాచర్ల, జూన్ 5 ప్రభాతవార్త:** ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఆర్టీసీ గ్యారేజి, బస్టాండ్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రయాణికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ గ్యారేజీలో మూత్రశాలలు, డ్రైనేజీ సమస్య గుర్తించినట్లు తెలిపారు. తక్షణమే సమస్యను పరిష్కరించాలని ఆర్టీసీ అధికారులకు తెలిపామన్నారు. ఆర్టీసీ లాభాల బాటలో పయనించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత వైకాపా



ప్రభుత్వంలో ఆర్టీసీ వ్యవస్థ నిర్వీర్యమైందన్నారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసి వాళ్ల సమస్యలను పరిష్కరించడంలో జగన్ విఫలమయ్యారన్నారు. జగన్ హయాంలో రహదారులు గుంతల రహదారులుగా మారి బస్సులన్నీ రిపేర్లతో, ఆర్టీసీ తీవ్ర నష్టాల్లో కూరుకుపోయేలా చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల డిపో మేనేజరు బత్తుల వీరాస్వామి, మాచర్ల బీజేపీ నియోజకవర్గం మాజీ కోకన్వీనరు పోకూరి కాశీపతి, పట్టణ అధ్యక్షుడు ఓర్సు క్రాంతికుమార్, రెంటచింతల మండల అధ్యక్షుడు బోయ నాగిరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు వంశీకృష్ణ, డిపో సిబ్బంది షేక్ మహమ్మద్ వలి, చంద్రారెడ్డి, చిన్నయ్య, సోమయ్య, చెన్న తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ సమస్యలపై ప్రభుత్వాలు దృష్టిపెట్టాలి

**- నారా లోకేష్ 20 లక్షల ఉద్యోగాల కల్పన నిరుద్యోగులకు వరం**

**- నవ్యాంధ్రప్రదేశ్ నిరుద్యోగ సంఘం రాష్ట్రఅధ్యక్షులు సాతులూరి కుమార్**

**మాచర్ల, జూన్ 5 ప్రభాతవార్త:** నవ్యాంధ్రప్రదేశ్ నిరుద్యోగ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ప్రతినిధుల విస్తృత స్థాయి సమావేశం




విజయవాడలోని మొగల్రాజపురం మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి నవ్యాంధ్రప్రదేశ్ నిరుద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాతులూరి కుమార్ మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా నారుద్యోగుల సమస్యలు తీరడం లేదని వాపోయారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రధాన వనరుగా ఉండాల్సిన చదువుకున్న యువత, నేడు ఉద్యోగాలు లేక కనీసం వారి కుటుంబాలకు కూడా భారమవడం సమాజంలో కనిపిస్తుందన్నారు. జాబ్ క్యాలెండర్ పేరుతో జగన్ నిరుద్యోగులను దారుణంగా మోసం చేశారన్నారు. 19 రకాల డిమాండ్లను త్వరలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. గౌరవ సంఘం నేత ఎంవీవీ మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలకు ఇచ్చే నోటిఫికేషన్ కోసం ప్రతి నియోజకవర్గంలో ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. నిరుద్యోగులకు పింఛను సదుపాయం కూడా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉషారాణి మాట్లాడుతూ ఉద్యోగాలు లేకపోవడం వల్ల మహిళలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. మహిళా సాధికారత సాధించాలంటే నిరుద్యోగ శాతాన్ని తగ్గించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. రాష్ట్ర వర్కింట్ ప్రెసిడెంట్ కేటీ రాజు మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేసి భవిష్యత్తులో ఔట్‌సోర్సింగ్ విధానాన్ని తీసివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్రప్రసాద్ నిరుద్యోగ సంఘం నాయకులు పావని నాయుడు, సౌదామిని, రాజేశ్వరి, లత, మూడు జిల్లాల కోఆర్డినేటర్ రవికుమార్, ప్రభాకర్, వంశీ, నరేంద్ర, తాడేపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# జంట హత్యల కేసులో ఆరుగురికి రిమాండ్

**మాచర్ల, జూన్ 5 ప్రభాతవార్త:** వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామ సమీపంలో గత నెల 24న జరిగిన జంట హత్యల కేసులో ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. గురువారం స్థానిక న్యాయస్థానంలో పోలీసులు వారిని హాజరుపరచగా న్యాయమూర్తి శ్రీనివాసకల్యాణ్ వారికి 14 రోజుల రిమాండ్ విధించారు. నిందితులను పోలీసులు గురజాల సబ్‌జైలుకు తరలించారు. గత నెల 24న బోదిలవీడు - గుండ్లపాడు గ్రామాల మధ్యలో జరిగిన దాడిలో జవిశెట్టి వెంకటేశ్వర్లు ఆయన సోదరుడు కోటేశ్వరరావులు హత్యకు గురయ్యారు. ఈ జంట హత్యల కేసు రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. గుండ్లపాడు గ్రామానికి చెందిన తెదేపా వర్గానికే చెందిన దగ్గర బంధువుల మధ్య తలెత్తిన రాజకీయ ఆధిపత్య విభేదాలే ఈ హత్యలకు కారణమని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ హత్యల వెనుక గల కారణాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఈ హత్య కేసులో నిందితులైన జవిశెట్టి శ్రీను, తోట వెంకటరామయ్య, తోట గురవయ్య, దొంగరి నాగరాజు, తోట వెంకటేశ్వర్లు, గెల్లిపోగు విక్రమ్‌లను పోలీసులు అరెస్టు చేసి మాచర్ల కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించారు.

# పెదనందిపాడు మండలంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

**పెదనందిపాడుజూన్ 5(ప్రభాతవార్త):** ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి లక్ష్మీదేవి ఆదేశాల మేరకు గురువారం పెదనందిపాడు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలోనీ వివిధ ప్రదేశాలలో మొక్కలు నాటు కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామపంచ యతీలకు సంబంధించిన సర్పంచులు ,రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది, ఉపాధి శ్రామికులు మరియు గ్రామ ప్రజలు ,ఉపాధి సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని



ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయగా. పెదనందిపాడు ఎంపీడీవో లక్ష్మీదేవి వరగాని గ్రామపంచాయతీ మంచినీటి చెరువు కట్టపై మొక్కలునాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏ బిపాలెం సొసైటీ మాజీ అధ్యక్షులు కూరేటి భూషయ్య.వరగాని సర్పంచ్ మేరీమ్మ బుల్లియ . సెక్రటరీ నాగయ్య. చెన్నుపాటి శివ నాగేశ్వరరావు . ఎన్ పూర్ణచంద్రరావు. బి రాంబాబు. కిషోర్. కృష్ణ . హరి. సాయిబాబు .తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రీ మాన్సన్ డ్రై సోయింగ్ పద్ధతిని పాటించాలి

**-ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాజకుమారి**

కొల్లిపర,జూన్ 5 ప్రభాత వార్త: రైతులందరూ ప్రీ మాన్సన్ డ్రై సోయింగ్ పద్ధతిని పాటిస్తే నాణ్యమైన పంటలను సాధించటానికి అవకాశం ఉందని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాజకుమారి అన్నారు.గురువారం మండల పరిధిలోని దావులూరు,దావులూరిపాలెం గ్రామాల్లో రైతులు సాగు చేసిన ప్రీ మాన్సన్ డ్రై సోయింగ్ పంటలను



వ్యవసాయ..ఉద్యానవన శాఖాధికారులు పరిశీలించి సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా రాజకుమారి మాట్లాడుతూ పచ్చిరొట్ట పైర్ల ద్వారా రైతుల భూసారాన్ని పెంచుకుని పెట్టుబడి ఖర్చు తగ్గించుకోవాలన్నారు.కార్యక్రమంలో అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన దేవాలయ నిర్మాణ కార్యక్రమంలో ఎమ్మెల్యే

**పొన్నూరు, జూన్ 5,ప్రభాతవార్త:** పట్టణం లోని మూడవ వార్డు మహాప్రస్థానం వద్ద వేంచేసియున్న శ్రీ కామేశ్వరీ సహిత ముక్తి నాదేశ్వరస్వామి దేవస్థానంలో నూతన దేవాలయానికి సంబంధించిన పనులు జరుగుతున్నాయి. వీటిని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ స్వయంగా సందర్శించి



పరిశీలించారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా సింహద్వారం ఏర్పాటు కార్యక్రమం జరిగింది. అందుకు సంబంధించిన పూజాదికార్యక్రమాలు ఎమ్మెల్యే నరేంద్రకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్వరలో పనులు పూర్తి చేసి ప్రతిష్టకు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తోట ప్రసాద్, అడపా శ్రీనివాసరావు, కత్తుల రవికిరణ్, సాయి తదితరులున్నారు.

# కుడి జలవిద్యుత్తు కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**విజయపురిసౌత్, జూన్ 5 ప్రభాతవార్త:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నాగార్జునసాగర్ కుడి గట్టు జలవిద్యుత్తు కేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తు కేంద్రం



ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు సీహెచ్ అప్పాజీ అధ్యక్షతన సుమారు 100 మొక్కలు సిబ్బంది నాటారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈలు జి.రాజారెడ్డి, ఎండీ అక్బర్, జి.రామకృష్ణ, బి.మోహన్‌బాబు, సత్యమూర్తి, వివిధ శాఖల ఇంజినీర్లు, సిబ్బంది, భద్రతా సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది, కాంట్రాక్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఎన్ కళాశాల ఉపాధ్యక్షునిగా బత్తుల మురళిని నియమించాలి

**నరసరావుపేట టౌన్, జూన్ 5 ప్రభాతవార్త :** ఎస్ఎస్ఎన్ కళాశాల ఉపాధ్యక్షునిగా బత్తుల మురళీని నియమించాలని పలువురు ప్రముఖులు, ప్రజా సంఘాల నాయకులు కోరారు. గురువారం పట్టణంలో జరిగిన కార్యక్రమంలో ఆర్యవైశ్య అన్నదాన సత్రం, ప్రజా సంఘాల నాయకులు, వాసవి మిత్రమండలి నాయకులు చేగు వెంకటేశ్వరరావు, జెల్లి శ్రీనివాసరావు, వెంకటసుబ్బారావు, ప్రసాద్, సత్యనారాయణ, శారదా, గీత, రమాదేవి తదితరులు మాట్లాడారు. గత 40 సంవత్సరాలుగా జిల్లా కేంద్రమైన పట్టణంలో వివిధ సేవా కార్యక్రమాలను బత్తుల మురళి నిర్వహిస్తున్నారన్నారు. ఎందరో పేద విద్యార్ధులకు విద్యాదానం చేసిన దాత అని తెలిపారు. అదే విధంగా కళాశాల అభివృద్ధిలోనూ ఆయన తనవంతు పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలను పరిగణలోకి తీసుకొని ఎస్ఎస్ఎన్ కళాశాల ఉపాధ్యక్షునిగా నియమించాలని వారు కోరారు.

# పల్నాడు జిల్లా రెడ్‌క్రాస్ సాధారణ జిల్లా సమావేశం

**నరసరావుపేట, జూన్ 5 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశాల మేరకు ఈ నెల 23వతేదీన కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో రెడ్‌క్రాస్ సాధారణ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి గురువారం తెలియజేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ పాట్రన్, వైస్ పాట్రన్, జీవితకాల సభ్యులు, లైఫ్ అసోసియేట్ సభ్యులు సమావేశంలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో పాల్గొనేవారు తమ రెడ్‌క్రాస్ గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకొని రావాలని సూచించారు. మెంబర్‌షిప్ కార్డు లేని వారికి సమావేశంలో అనుమతి ఉండబోదని ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి తెలియజేశారు.

# మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు చేయాలి

**-ఎంఈవో సాల్మన్‌రాజు**

**కొల్లిపర,జూన్ 5 ప్రభాతవార్త:** ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు చేయాలని ఎంఈవో సాల్మన్‌రాజు అన్నారు.గురువారం కొల్లిపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏజన్సీ నిర్వాహకులకు విద్యాశాఖాధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సాల్మన్‌రాజు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో-2 యూన్సిలత, సీఆర్పీలు పిడపర్తి రమేష్‌బాబు,వి.మురళి తదితరులు పాల్గొన్నారు.



# జంట హత్యల కేసులో నిందితులు అరెస్టు

**నరసరావుపేట క్రైం, జూన్ 5 ప్రభాతవార్త :** జిల్లాలోని వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామానికి చెందిన జెవిశెట్టి వెంకటేశ్వర్లు, జెమ్మిశెట్టి కోటేశ్వరరావుల జంట హత్యల కేసులో నిందితులను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ కె.శ్రీనివాసరావు గురువారం తెలిపారు. విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. మే 24న మండాది - బోదిలవీడు గ్రామాల మధ్య కాపుకాసి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావులను నిందితులు తోట వెంకటరామయ్య, జెవిశెట్టి శ్రీనివాసరావు, తోట గురవయ్య, డి.నాగరాజు, తోట వెంకటేశ్వర్లు, గెల్లిపోగు విక్రమ్‌లు అటకాయించారు. పంచాయితీ ఎన్నికల్లో తమకు మృతులు అడ్డురాకూడదని వారిని భౌతికంగా అంతమొందించేందుకు నిందితులు కుట్ర చేశారు. వారిని కారుతో గుద్ది హత్య చేయడం జరిగింది. సాంకేతిక పరిజ్ఞానంతో హత్య కేసును గురజాల డిఎస్పీ జగదీష్, సి.ఐ. నఫీజ్‌భాషలు అరెస్ట్ చేసినట్లు ఎస్పీ కె.శ్రీనివాసరావు తెలియజేశారు.



**నాలుగు చోరీ కేసుల్లో నిందితుని అరెస్ట్...**

నాలుగు చోరీ కేసుల్లో నిందితుడైన గోపిశెట్టి నాగమల్లేశ్వరరావును పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలను జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు విలేకర్లకు తెలియజేశారు. నిందితుడు నాగమల్లేశ్వరరావు చిలకలూరిపేట, నరసరావుపేట రూరల్ ప్రాంతాలలో దొంగతనాలకు పాల్పడ్డాడు. మండలంలోని పెట్లూరివారిపాలెం, పమిడిపాడు గ్రామాలతో పాటు టౌన్‌లోనూ చోరీలు చేశాడు. ఈ కేసుల్లో రూ.33 లక్షల 50 వేల విలువైన 380 గ్రాముల బంగారం, ఆరు కేజీల వెండిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విలేకర్ల సమావేశంలో డిఎస్పీ కె.నాగేశ్వరరావు, సి.ఐ.లు పాల్గొన్నారు.

# రక్షణ చర్యలపై అవగాహన సదస్సు

**గుంటూరు కార్పొరేషన్,జూన్5,ప్రభాతవార్త:**

యుజిడి, సెప్టిక్ ట్యాంక్ కార్మికులు విధుల్లో తగిన రక్షణ పరికరాలు ధరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు సూచించారు. గురువారం నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టం (నమస్తే)లో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని అండర్ గ్రౌండ్



డ్రైనేజి (యూజిడి), సెప్టిక్ ట్యాంక్ లను శుభ్రపరిచే కార్మికులకు పని ప్రదేశాల్లో తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యూజిడి, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ కార్మికులు నిత్యం ప్రమాదకర ప్రాంతాల్లో పారిశుధ్య పనులు నిర్వహిస్తూ ప్రజారోగ్యానికి రక్షణగా నిలుస్తున్నారన్నారు. కార్మికులు ఆరోగ్య భద్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాయన్నారు. నమస్తే పథకం ద్వారా గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో యూజిడి కార్మికులకు పిపిఈ కిట్లు అందించామని, ఇంకా ఎవరికైనా కావాలి అంటే వివరాలతో జిఎంసి ప్రజారోగ్య విభాగంలో సంప్రదించాలన్నారు. కిట్ లో ఫుల్ బాడీ సూట్, గమ్ బూట్లు, చేతి గ్లౌజులు, నైట్రిల్ మాస్క్, ఎన్95 మాస్క్, సేఫ్టీ కళ్ళద్దాలు, హెల్మెట్ లు ఉంటాయని, కార్మికులు విధుల్లో తప్పనిసరిగా రక్షణ పరికరాలు ధరించడం ద్వారా ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఈఈ సుందర రామి రెడ్డి, స్వచ్చాంధ్ర కార్పోరేషన్ నుండి అనిల్, వినయ్, జిఎంసి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటండి

**పెదకూరపాడు, (అచ్చంపేట) జూన్ 5 ప్రభాతవార్త :** అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా దేవరంపాడు నగరవరంలో ఫారెస్ట్ డిఆర్ఓ నీలిమ



మొక్కలు నాటారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫారెస్ట్ డిఆర్ఓ నీలిమ నేషనల్ ఫండమెంటల్ లీగల్ రైట్స్ సిటిజన్ కన్జ్యూమర్ ఇంప్లిమెంట్ సొసైటీ వైస్ ఛైర్మన్ రాంబాబు పర్యావరణ కమిటీ మెంబర్ కుమార్, శౌరిబాబు పాల్గొన్నారు.

# ముగిసిన సమ్మర్ క్యాంప్

**అమరావతి, జూన్ 5 ప్రభాతవార్త :** అమరావతిలోని స్థానిక శాఖా గ్రంథాలయంలో సమ్మర్ క్యాంప్ గురువారంతో ముగిసినట్లు లైబ్రేరియన్ వెంకాయమ్మ తెలియజేశారు. విద్యార్ధులకు గురువారం యోగా అంశంపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. సూర్య నమస్కారాలు, కథలు చెప్పడం, స్వర్ణాంధ్ర - 2047 పై చిత్రలేఖనం పోటీలు, క్విజ్, ఎస్ఏ రైటింగ్ పోటీలను నిర్వహించామన్నారు. అదే విధంగా విద్యార్ధులకు లెమన్ స్పూన్, వివిధ కేటగిరిలలో పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశామని లైబ్రేరియన్ వెంకాయమ్మ తెలియజేశారు.



# ప్రశాంతంగా ఎడ్ సెట్ పరీక్ష 21న ఫలితాలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ,జూన్5, ప్రభాతవార్త:** ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నిర్వహించిన ఎడ్ సెట్2025 పరీక్ష గురువారం ప్రశాంతంగా ముగిసిందని సెట్ కన్వీనర్ ఆచార్య ఎవివిఎస్.స్వామి తెలిపారు. మొత్తం 87 ఆన్‌లైన్ కేంద్రాలలో ఈ పరీక్షకు 14609మంది హాజరయ్యారని పేర్కొన్నారు. ఈనెల 10వ తేదీన కీ



విడుదల చేస్తామని వెల్లడించారు. ఫలితాలను 21వ తేదీన విడుదల చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంలో ఆచార్య బ్రహ్మాజీరావు, ఆచార్య తులసీదాసు తదితరులు ఉన్నారు.

# ప్రపంచ మానవాళికి పెనుముప్పుగా మారిన ప్లాస్టిక్

**-యస్‌సి రైల్వే డియంయం చంద్రకాంత్ కడక్**

**గుంటూరు తూర్పు, జూన్ 5 ప్రభాతవార్త :** ప్రపంచ మానవాళితో పాటూ జంతు జాతులకు సైతం ప్లాస్టిక్ పెనుముప్పుగా పరిణమించిందని దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ మెటీరియల్ మేనేజర్ చంద్రకాంత్ గడక్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా గురువారం చాకలికుంటలో సామాజిక వేత్త మంజునాధ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చంద్రకాంత్ మాట్లాడుతూ ఒకసారి వినియోగించి పడేసే ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి పెనుసవాలుగా మారిందన్నారు. ప్రాణాపాయమైన సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులు మనిషి శరీరాన్ని క్యాన్సర్ రూపంలో చిదిమేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని గడక్ పిలుపునిచ్చారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో అవసరం లేకున్నా చెట్లని నరికేయటంపై ఆందోళన వ్యక్తం చేశారు.



ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడమే కాకుండా వాటి పరిరక్షణను సామాజిక బాధ్యతగా భావించాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తన వంతుగా వేలాది మొక్కలను నాటుతున్న ప్రకృతి ప్రేమికుడు మంజునాధను ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో నరసయ్య, చైతన్య, ఉదయ్, రమేష్, ప్రసాద్‌బాబు, చిన్నారావు, అశోక్, మెహబుబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణతోనే ఆరోగ్యకరమైన సమాజం

**గుంటూరు విద్య ,జూన్ 5,ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణతోనే ఆరోగ్యకరమైన సమాజం నెలకొంటుందని ఆ దిశగా ప్రతి పౌరుడు పర్యావరణ పరిరక్షణను వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవలసిన అవసరం ఉందని స్వరాణ్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు.పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా స్థానికంగా పలుచోట్ల కార్యకర్తలు నాయకులతో కలసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఏసుబాబు మాదిగ మాట్లాడుతూ మొక్కలు వృక్షాలు కార్బన్‌డైయాక్సైడ్‌ను తీసుకొని ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయని,మానవులు జంతుజాలం అక్సిజన్ ను తీసుకొని కార్బన్‌డైయాక్సైడ్ ను విడుదల చేస్తాయని ఈ నేపథ్యంలో ఈ రెండింటి మధ్య సమతుల్యత,సమన్వయం,సయోధ్యచాలా అవసరం అన్నారు.వాతావరణంలో కార్బన్‌డైయాక్సైడ్ పెరిగితే ఓజోన్ పొర దెబ్బతింటుందని,భూమి వేడిమి శాతం పెరుగుతుందని తద్వారా వాతావరణ సమతుల్యత దెబ్బతింటుందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి పెంపకం పట్ల సామాజిక బాధ్యతతో ఉంటే కనీసం కొన్ని సంవత్సరాల తర్వాత అయినా పర్యావరణంతో పాటు పచ్చదనం వెల్లివిరుస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు మక్కెన ప్రభాకర్ మాదిగ,నగర అధ్యక్షులు సుబ్బయ్య మాదిగ,నగర ఉపాధ్యక్షులు గూడూరు విజయ మాదిగ,వన్‌టౌన్ అధ్యక్షులు బల్లారపు శ్యామ్ మాదిగ,ఉపాధ్యక్షులు కారుమళ్ళ చెంచు మాదిగ,టూ టౌన్ అధ్యక్షులు ఏనుబర్ల సురేష్‌మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

**ఎ కొండూరు, జూన్ 5, ప్రభాతవార్త :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఒక్కరు మొక్కలు నాటుదాం అనే కార్యక్రమంలో భాగంగా ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా ప్రతినిధులు పాల్గొని వనం మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని గురువారం ఒక మహోద్యమంలా



నిర్వహించారు. ఎ కొండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడివో బొజ్జగాని శ్రీనివాసరావు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సాయిరాం, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు ఎంఎన్‌ఆర్ఇజిఎస్ ఎపివో అనురాధ, వివిధ శాఖల అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**-మండల తెదేపా బిసి సెల్ లీడర్ బెజవాడ శంకర్**

**ఎ కొండూరు, జూన్ 5, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో సాహెబ్ కుంట వద్ద తెలుగుదేశం పార్టీ మండల బిసి సెల్ అధ్యక్షుడు గ్రామ పార్టీ అధ్యక్షుడు బెజవాడ శంకర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు పాల్గొని వన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా



నిర్వహించారు. ఈ సదర్భంగా కుంట వద్ద శంకర్ చెట్లు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.

# నెట్టెం రఘురామ్ కెడిసిసి బ్యాంక్ ఛైర్మన్‌తో మరింత బలోపేతం

**తెదేపా మండల ప్రెసిడెంట్ గడ్డి కృష్ణారెడ్డి ఆశాభావం**

ఎ కొండూరు, జూన్ 5, ప్రభాతవార్త : తెలుగుదేశం ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి టిడిపి సీనియర్ నాయకుడు నెట్టెం రఘురామ్ గురువారం విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో



కెడిసిసి బ్యాంక్ ఛైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎ కొండూరు మండల పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి అభినందించారు. నెట్టెం రఘురామ్ కెడిసిసి ఛైర్మన్‌గా నియమించడం వల్ల కెడిసిసి బ్యాంక్ బలోపేతంతో పాటు ఉమ్మడి కృష్ణాజిల్లాల రైతుల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తారని కృష్ణారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి సిఎం చంద్రబాబు లోకేష్‌బాబులకు హర్షం ప్రకటించారు.

# పత్తిపురుగు మందు జివోరా ఆవిష్కరణ

**విజయవాడ, జూన్ 5, ప్రభాతవార్త :** పురుగుమందుల పోర్ట్‌ఫోలియోను విస్తరించడంపై తదేక దృష్టితో భారతదేశంలోని ప్రముఖ వ్యవసాయ రసాయన ఉత్పత్తుల సంస్థ క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్ సిసిపిఎల్ మార్కెట్ లీడర్‌గా తన స్థానాన్ని బలోపేతం చేసుకోవడానికి పత్తిలో రసంపీల్చే తెగులుకు ఒక ప్రధాన పరిశోధన ఆధారిత పురుగుమందు జివోరాను ఆవిష్కరించింది.

